తెలుగు భాషా బోధిని

రెండో పుస్తకం

రచయిత

పోరంకి దక్షిణామూర్తి, ఎం. ఏ.

సంపాదకులు

డాక్టర్ బి.హెచ్. కృష్ణమూర్తి,
భాషాశాస్త్ర విభాగాధ్యక్షులు,
ఉస్మానియా విశ్వవిద్యాలయం.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ (ఆంధ్ర)
ఖైరతాబాద్, హైదరాబాదు - 4.
ఆంధ్రప్రదేశ్


(విధం)
క్షించి శాస్త్రీయ
నన విధానంలో
విద్యావంతులైన

10వ పాఠం
ంగు దేవనాగరి
ుగు లిపిలోనే
ాథమిక లక్ష్యం
ాసిన ఆధునిక
్యం చదవటం-
తెలుగుదేశంలో
ఈ పుస్తకాలలో
ు భేదాలున్నా
ా లేవు; ఉదా.
ి రూప భేదా

్యాల నిర్మాణం
చిన్న వాక్యాల
ిచటం సాధ్యం
అని ఎవరూ
ం చెప్పవచ్చు.
జవాబులుగా
ు వాక్యాలుగా
దేన్నయినా,
. ఈ విధంగా

తెలుగు భాషా బోధిని

రెండో పుస్తకం



తెలుగు భాషా బోధిని

రెండో పుస్తకం

రచయిత

పోరంకి దక్షిణామూర్తి, ఎం. ఏ.

సంపాదకులు

డాక్టర్ బి.హెచ్. కృష్ణమూర్తి,
భాషాశాస్త్ర విభాగాధ్యక్షులు,
ఉస్మానియా విశ్వవిద్యాలయం.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ (ఆంధ్ర)
ఖైరతాబాద్, హైదరాబాదు - 4.
ఆంధ్రప్రదేశ్

ముందు మాట

—*—

(తెలుగు భాషాబోధిని ఒకటో పుస్తకంనుంచి పునర్ముద్రితం.)

1. ఆంధ్రేతరులకు తెలుగు నేర్పటానికి ప్రత్యేకంగా ఉద్దేశించి శాస్త్రీయ పద్ధతుల్లో రాసిన రెండో తెలుగు పుస్తకం ఇది. భాషా బోధన విధానంలో జరిగిన పరిశోధనలను దృష్టిలో పెట్టుకొని హిందీ మాట్లాడే విద్యావంతులైన వయోజనుల కోసం వీటిని తయారుచేశాం.

2. (ఒకటో పుస్తకంలో మొత్తం 24 పాఠాలున్నాయి. 10వ పాఠం తరవాత తెలుగు లిపి ప్రవేశ పెట్టాం; 11 నుంచి 16 దాకా తెలుగు దేవనాగరి లిపుల్ని సమన్వయించుకుంటూ రాశాం; 17 నుంచి 24 దాకా తెలుగు లిపిలోనే పాఠాలున్నాయి. ఆధునిక జీవద్భాష ఏదైనా నేర్చుకోటంలో ప్రాథమిక లక్ష్యం ఆ భాష వ్యవహర్తలతో మాట్లాడగలగటం; ఆ భాషలో రాసిన ఆధునిక సాహిత్యం చదవటం. ఆపైన శ్రద్ధ ఉంటే ప్రాచీన సాహిత్యం చదవటం- ఉత్తరోత్తర సాధించదగిన లక్ష్యాలు. ఈలక్ష్యసాధనకు అనువుగా తెలుగుదేశంలో శిష్టులు వ్యవహరించే భాషలోనే సులభసంభాషణశైలిలో ఈ పుస్తకాలలో పాఠాలు రాయటం జరిగింది. శిష్టుల భాషలో కొద్దిపాటి ప్రాంతీయ భేదాలున్నా అవి ఒకరినొకరు అర్థం చేసుకోటానికి అడ్డు వచ్చేంత ఎక్కువగా లేవు; ఉదా. చెయ్యటం - చెయ్యడం; చెప్పాడు - చెప్పినాడు, మొ|| ఇటువంటి రూప భేదాలన్నీ శిష్టవ్యావహారికంలో మేము ఆమోదించే సాధురూపాలే.

3. భాష అంటే అనేక వాక్య సముదాయం. అలాటి వాక్యాల నిర్మాణం ఒక్కొక్క భాషకు విలక్షణంగా ఉంటుంది. ఏ భాషలోనైనా చిన్న వాక్యాల పరిమితిని నిరూపించవచ్చు గాని, పెద్ద వాక్యాల పరిమితి నిరూపించటం సాధ్యం కాదు. 'ఇంతకు మించి పొడుగైన వాక్యం ఈ భాషలో ఉండదు' అని ఎవరూ చెప్పలేరు; కాని 'ఇంతకంటె చిన్నవాక్యం ఉండదు' అని మాత్రం చెప్పవచ్చు. అలానే తెలుగులో 'ఇది ఏమిటి?' 'అది ఏమిటి?' అనే ప్రశ్నలకు జవాబులుగా 'ఇల్లు. పుస్తకం, గది. చెట్టు, పువ్వు,' మొదలైన ఏక పదాలను వాక్యాలుగా కూడా ప్రయోగించ వచ్చు. కాని, నేను పైన రాసిన వాక్యాల్లో దేన్నయినా, మరికొన్ని మాటలు చేర్చి ఎంత లెక్కనన్నా పొడుగించవచ్చు. ఈ విధంగా

వాక్యాలు భాషలో అనంతంగా ఉన్నా వాటి నిర్మాణంలో ఏవో లెక్కపెట్ట దగినన్ని తీరులు, ఫణితులు, లేక నమూనాలు మాత్రమే ఉంటాయి. వాక్యాలు చిన్నవైనా పెద్దవైనా ఈ నమూనాలను గుర్తించి అలవరచు కొన్నప్పుడే భాషాభ్యాసన లక్ష్యం సిద్ధిస్తుంది. పుస్తకంలో చదివి గుర్తుపెట్టుకొన్న వాక్యాలనే వాడి, కొత్తవాక్యాలు సొంతంగా సృష్టించే శక్తి లోపించినప్పుడు ఆ భాష రానట్టే. భావనలో పాతుకొన్న వాక్య నిర్మాణ ఫణితుల మూలంగా అవసరాన్ని బట్టి కొత్తవాక్యాలు సృష్టించ గలగటమే అన్య భాషాభ్యసన లక్ష్యం. ఒక్కొక్క నమూనాలో అనేక వాక్యాలు చదివి, చెప్పి, వల్లించటం వల్ల - ఆ నమూనా వ్యక్తి భావనలో అలవాటుగా పాతుకుపోతుంది.

4. ఒకటోపుస్తకం మొదటిపాఠంలో - 'అది ఏమిటి?' 'అది పుస్తకం', 'అది నా పుస్తకం' 'అది చిన్న పుస్తకం' వంటివి నాలుగు నమూనాలున్నాయి. 'అది పుస్తకం' అనేవాక్యంలో రెండు పదాలున్నాయి. అర్థంలోనూ, రూపంలోను ఈ రెండు పదాలకున్న పరస్పర సంబంధం ఆ వాక్య నిర్మాణానికి లక్షణం. 'అది' స్థానంలో 'ఇది' చేర్చవచ్చు; 'పుస్తకం' స్థానంలో అమహద్విశేష్యం ఏకవచన రూపం ఏదైనా ఉండవచ్చు - ఇల్లు, బొమ్మ, జెండా, గోడ, కలం, కాగితం, మొ; వి; అంటే ఈ వాక్యం నమూనా బోధపడ్డ విద్యార్థి నేర్చుకోవలసినవి కొత్తమాటలే; ఆ మాటల్ని నమూనాలో సరిపెట్టి అనేక వాక్యాలు సృష్టించుకోగలడు. ఈ శక్తి అలవడటానికి ఆట్టే వ్యాకరణం గూడా బోధించవలసిన అవసరం లేదు. ఇదే ఫణితిలో కూర్చిన పది పదిహేను వాక్యాలు చెప్పించి, చదివించిన మీదట వాటిల్లో ఉన్న నిర్మాణసూత్రం సహజంగా గతార్థమౌతుంది. పై పద్ధతిలో ఒక వాక్యం ఒరవడిని బట్టి అనేక వాక్యాలు కల్పించే పద్ధతిని 'ఆదేశ విధానం' (Substitution) అంటారు.

5. పై చిన్నవాక్యాన్ని 'నా, నీ, మన' మొ. సార్వనామిక విశేషణాలవల్లగాని, 'చిన్న, పెద్ద, కొత్త', పాత మొ. గుణ విశేషణాల వల్లగాని పొడుగించవచ్చు. ఉదా: అది నా పుస్తకం, అది కొత్త పుస్తకం ఈ విధంగా విశేషణాలు గాని అవ్యయాలుగాని చేర్చి వాక్యాన్ని పొడిగించే పద్ధతిని 'ఆగమ విధానం' (Expansion) అంటారు. ఈ రకంగా నిష్పన్నమైన వాక్యాలకు 'కాదు' చేరిస్తే వ్యతిరేక వాక్యాలవుతాయి:- 'ఆ' చేరిస్తే ప్రశ్నార్థక

వాక్యాలవుతాయి. ఈ చివరి పద్ధతిలో ఒక వాక్యానికి మరొక వాక్యంగా మార్చటం "పరివర్తన విధానం" (Transformation) అంటారు. ఆదేశాగమ పరివర్తన విధానాలు వాక్యాల అన్యోన్య సంబంధాన్ని తెలియజేస్తాయి. భాషాభ్యాసంలో ఇవి విద్యార్థికి అలవడటం వల్లనే కొత్త వాక్యాలు సృష్టించేశక్తి ఏర్పడుతుంది.

(I) ఆదేశవిధానం :

ఇది అది	ఇల్లు పుస్తకం కలం కాగితం జెండా
ఇవి అవి	ఇళ్ళు పుస్తకాలు కలాలు కాగితాలు జెండాలు

(II) ఆగమ పరివర్తన విధానాలు :

ఇది పుస్తకం → ఇది నాపుస్తకం

↓ ↓

(a) ఇది పుస్తకమా ? → ఇది నా పుస్తకమా ?

(b) ఇది పుస్తకం కాదు. → ఇది నా పుస్తకం కాదు.

(c) ఇది పుస్తకమే. → ఇది నా పుస్తకమే.

పై విధంగా, ప్రాతిపదికగా ఉన్న ఒక చిన్న వాక్యం నుంచి, ఆగమాదేశ పరివర్తన విధానాల వల్ల అనేక వాక్యాలు సృష్టించే శక్తి నేర్పటమే భాష నేర్పటం. అధ్యాపకుడు ఈ దృష్టితో పాఠాలు నేర్పాలి.

6. ప్రశ్నోత్తర పద్ధతివల్ల సంభాషణ సులభంగా అలవడుతుంది. అధ్యాపకుడు పాఠంలో ఒక్కొక్క వాక్యం తాను చదివి, విద్యార్థులచేత చదివించి, అవసరమైనచోట వాళ్ళ భాషలో అర్థం చెప్పాలి. వీలైనంతవరకూ

తెలుగులోనే మాట్లాడుతూ పాఠం చెప్పటంలో ఎక్కువ ప్రయోజనం ఉంది. అర్థం అయినా కాకపోయినా అధ్యాపకుడు మాట్లాడే తెలుగు మాటల విసికిడి విద్యార్థుల అనుకరణ శక్తికి ఆలంబనమౌతుంది. పాఠం అంతా చదివించి ఒక్కొక్క పాఠంలో ఉన్న నమూనాల తీరులోనే విద్యార్థులను ప్రశ్నించి వాళ్ళ చేత సమాధానాలు చెప్పించాలి. రోజూ సుమారు ఇరవై నిమిషాలన్నా పాఠం లోని నమూనా లాధారంగా విద్యార్థులు వాళ్ళలో వాళ్ళు ప్రశ్నోత్తర పద్ధతిన సంభాషించుకొనే అలవాటు చెయ్యాలి. లేకపోతే వాళ్ళకు ప్రత్యుత్తర వాక్యాలే గాని ప్రశ్నార్థక వాక్యాలు అలవడవు.

7. హిందీలోని ధ్వనివాక్య నిర్మాణానికి, తెలుగులోని ధ్వనివాక్య నిర్మాణానికి చాలా తేడాలున్నాయి; సమాన ధర్మాలు గూడా ఉన్నాయి. తేడా లున్న చోట్ల అభ్యాసక్లేశం ఉంటుంది. అటువంటి చోట్ల అధ్యాపకుడు ప్రత్యేక శ్రద్ధ చూపాలి; ఎ-ఏ, ఒ-ఓల భేదం, ఇప్పటికి తెలుగులో కొత్తగా ఏర్పడ [æ] ఆ అనే ధ్వని (చెప్పాడు; మొ). హిందీ మాట్లాడే వాళ్ళకు ఉచ్చారణ సమస్యలు. ఈ తేడాల వల్లనే అర్థంలో మార్పువచ్చే జంటమాటలు వాళ్ళచేత పదేపదే చెప్పించి, రాయించి, గుర్తించే శక్తి కలిగించాలి; ఉదా : కొడి-కోడి గొడుగు-గోడు, మొ. వి.

క్రియలు లేని వాక్యాలు హిందిలో ఉండవు. అవి తెలుగులో ఎక్కువగా వాడుతాం. అందుచేతనే ఉంది-లేదు, మొ. సక్రియాపదాలు ప్రవేశపెట్టక ముందే ఇటువంటి వాక్యాలతోనే మొదటి నాలుగు పాఠాలు రాశాం. లేకపోతే 'ఇది పుస్తకం ఉంది' అని అలవాటు కొద్దీ అనేస్తారు. వాక్య నిర్మాణంలో ఉన్న ఇలాటి తేడాలపై అధ్యాపకుడు దృష్టి పెట్టాలి. తెలుగు క్రియల్లో-కొంత వరకు హిందీలో లాగానే డు, రు, వు, రు, ను, ము అనే సర్వనామ విభక్తులు, కర్తృపదసంబంధాన్ని తెలియజేసేవి వస్తాయి. ఉదా : నేను వెళ్తాను, మొ. వి. అయిదో పాఠంలో అందువల్ల ఈ రూపభేదాలు లేని 'తెలుసు' అనే క్రియను ముందుగా ప్రవేశపెట్టాం. సమాపక క్రియల్లో అటం/అడం రూపాలను, వర్తమాన భూత భవిష్య ద్రూపాలనే మొదటిపుస్తకంలో ప్రయోగించాం. నామ విభక్తుల్లో ప్రధానమైనను/ని, కు/కి. కోసం, నుంచి, మొ. వే ఈ పుస్తకంలో వాడటం జరిగింది. ఎక్కువ వాడుకలోనలిగే మాటలు రెండువందలయాభై కి

మించకుండా మొదటి పుస్తకంలో ప్రవేశపెట్టాం. అవసరాన్ని బట్టి ప్రతిపాఠం లోనూ అధ్యాపకుడు కొన్ని కొత్తమాటలు చేర్చి, నిరూపించిన వాక్య ఫణితుల్లో విద్యార్థుల చేత చెప్పించవచ్చు.

8. ఈ పుస్తకాలుచదివిన తరువాత తెలుగు కొంచెం మాట్లాడే శక్తి రావటమే గాక తెలుగులో ఉన్న కొన్ని ప్రధానవాక్యనిర్మాణాలు ఆధారంగా సొంత వాక్యాలు కల్పించే సామర్థ్యం విద్యార్థులకు అలవడుతుంది.

9. రెండో పుస్తకంలో 22 పాఠాలున్నాయి. మొదటి పుస్తకంలో లేని నమూనాలు, సంభాషణ శైలిలో ఈ పుస్తకంలో ప్రవేశ పెట్టాం. క్లిష్ట వాక్యరచన దీనివల్ల అలవడుతుంది. చేసి, చేస్తే, చేసినా, చేయకుండా, చెయ్యక పోతే, చెయ్యకపోయినా వంటి అసమాపక క్రియారూపాలు రెండో పుస్తకంలో వస్తాయి. కొద్ది వ్యాకరణ చర్చ కూడా అక్కడే చేశాం.

ఈ పుస్తకాలు వాడిన అధ్యాపకులు, విద్యార్థులు తమతమ పఠన పాఠ నానుభవంతో ఏమన్నా మార్పులు చేర్పులు సూచిస్తే కృతజ్ఞతతో స్వీకరిస్తాం.

హైదరాబాదు
19-5-68

భద్రిరాజు కృష్ణమూర్తి
(భాషాశాస్త్ర విభాగాధ్యక్షుడు
ఉస్మానియా విశ్వవిద్యాలయం)

ఒక మాట

ఉత్తర భారతంలో తెలుగు, ఇతర దక్షిణదేశ భాషలు నేర్చుకోవాలనే కుతూహలం ఇప్పుడిప్పుడు కనుపడుతున్నది. ఉత్తర ప్రదేశ రాష్ట్రప్రభుత్వంవారు రెండు సంవత్సరాలుగా 10 కేంద్రాలలో దక్షిణ భారత భాషలు నేర్పించే పథకాన్ని అమలు పరుస్తున్నారు. వాటిలో 7 కేంద్రాలలో తెలుగు నేర్పబడుతున్నది. ఆంధ్రప్రదేశ్ నుండి కొందరుపాధ్యాయు లారాష్ట్రంలో పనిచేస్తున్నారు. ఇతర ఉత్తరదేశ రాష్ట్రాలలో కూడా దక్షిణ భారత భాషలు నేర్చుకోవాలనే కోరిక కలుగుతున్నది. ఇలా నేర్చుకునే వారందరు మాతృభాష (హిందీ) బాగా వచ్చినవారే. తెలుగులో వ్యావహారిక జ్ఞానం సంపాదించుకోవాలని కోరుతున్న వారే. అలాంటి వారికి తగిన పాఠ్యపుస్తకాలు లేవు. ఈ కొరతను తీర్చటానికి దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ, పాఠ్యపుస్తకాల రచనకు పూనుకొన్నది. "తెలుగు భాషా బోధిని" అనే నాలుగు వాచకాలు, రెండు ఉపవాచకాలు, రెండు అనువాద రచనలు ప్రచురింప బడ్డాయి.

సాధారణంగా వ్యవహార జ్ఞానానికి భాష నేర్చుకొంటారు. ఆంధ్రేతరుల కలా ఉపయోగ పడడానికే శిష్టవ్యావహారిక భాషలో ఈ పుస్తకాలు రచింప బడ్డాయి. వీటిలో అనుసరింపబడ్డ పద్ధతి సంభాషణా పద్ధతి. అయితే శిష్ట వ్యావహారిక భాషకు నిర్దిష్టమైన వ్యాకరణం లేదు. వాడుక రూపాలే ప్రామాణికము లవుతున్నవి. ఈ పుస్తకాలన్నీ పూర్తిగా చదివితే తెలుగు భాషలో ప్రాథమిక వ్యవహార జ్ఞానం కలుగుతుందనే మా విశ్వాసం. కృష్ణ, సుమతి, వేమన శతకాలనుండీ, కొంద రాధునికవుల రచనల నుండీ పద్యాలు, గేయాలు

కూడా చేర్చాము. తమ రచనలను ఈ పుస్తకాలలో చేర్చడానికి అనుమతించిన డా॥ సి. నారాయణరెడ్డి, 'కరుణశ్రీ' గార్లకు మా కృతజ్ఞతలు.

భారతీయ భాషలలో, హిందీ తర్వాత తెలుగే అధిక సంఖ్యాకుల భాష. హిందీ, తెలుగు-రెండు భాషలకూ విపుల శబ్దరాశిలో సంస్కృతమే మాతృక. కనుక ద్రావిడభాష లన్నింటిలో తెలుగే హిందీ భాషీయులకు చాలా సులభంగా అర్థం కాగల భాష. ఈ పుస్తకాల ద్వారా ఆంధ్రప్రదేశ చరిత్ర, సంస్కృతి, జనుల జీవన విధానం, ప్రముఖ నాయకుల పరిచయం కలిగించే ఉద్దేశ్యం కూడా పెట్టుకొన్నాము. మా యీ ప్రయత్నం తెలుగు, హిందీ ప్రాంతాల జనుల సన్నిహితత్వానికి దోహదం చేయగలదని ఆశిస్తున్నాము.

మా యీ కృషిలో తోడ్పడిన డా॥ భద్రిరాజు కృష్ణమూర్తి గారికి, సంపాదక మండలిలోని ఇతర సభ్యులకు, రచయితలకు, చిత్రకారులకు, పుస్తకాలను అందంగా అచ్చొత్తించిన ముద్రాపకులకు, ఆర్థిక సహాయ మందజేసిన కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ వారికీ మా హార్దిక అభివందనాలు.

స్వామి రామానందతీర్థ
అధ్యక్షులు
దక్షిణ భారత హిందీ ప్రచార సభ,
(ఆంధ్ర.)

హైదరాబాదు,
20—3—1968.

प्रस्तावना

भारत की भिन्न भिन्न भाषाओं के बीच ऐक्य की भावना तथा व्यवहार की अनुकूलता लाने के विचार से दक्षिण भारत हिन्दी प्रचार सभा पिछली अर्ध शताब्दी से हिन्दी प्रचार में संलग्न रही है। महात्माजी की प्रेरणा से सभा ने एक और दिशा में भी कदम उठाया है। वह है, सभी भारतीयभाषाओं तथा साहित्यों में हिन्दी के द्वारा सामंजस्य तथा समचेतना उत्पन्न करना, जिससे देश में राष्ट्रीयता की पुष्टि होती रहेगी।

इधर शिक्षा के क्षेत्र में, केन्द्र सरकार ने त्रिभाषा सूत्र पर अपना विश्वास प्रकट किया और हिन्दी भाषी-प्रान्तों में दक्षिण भारतीय भाषाओं के अध्ययन के प्रति उत्साह दिखाया जाने लगा है। तेलुगु भाषा के अध्ययन तथा अध्यापन के लिए उपयोगी पाठ्य पुस्तकें तैयार कर सहायता पहुँचाने का काम आंध्र प्रदेश की इस सभा ने अपने ऊपर लिया। फलस्वरूप, इस वर्ष ८ पुस्तकें प्रकाशित की जा रही हैं।

तेलुगु आंध्र प्रदेश की भाषा है। हिन्दी के बाद भारत में यही अधिक प्रचलित है। द्राविड परिवार में उत्पन्न होकर संस्कृत तथा प्राकृत से विकास पा जाने के कारण इसे भारत की प्रतिनिधि भाषा कहा जा सकता है। तेलुगु की साहित्यिक शैली लगभग एक हजार वर्ष पूर्व प्रचलित ढांचे पर खड़ी है। इस दीर्घकाल में जो जो परिवर्तन होते आए हैं वे सब आज की व्यावहारिक भाषा में सुनिश्चित हुए हैं। इस वर्तमान शैली को 'शिष्ट व्यावहारिक भाषा' कहा जाता है, और इसी में आधुनिक युग का अधिकांश साहित्य रचा जा रहा है। इन आठ पुस्तकों में इस नूतन शैली का बहु-प्रचलित रूप प्रस्तुत किया गया है। अन्य भाषा-भाषी इसे सीख कर सरलता से विचार विनिमय कर सकेंगे।

इस पुस्तक माला की प्रथम दो पुस्तकें संभाषण के लिए अनुकूल संरचनाओं (स्ट्रक्चरों) के आधार पर लिखी गई हैं। तीसरी और चौथी में ऐसा विषय दिया गया है जिससे पाठक आन्ध्र के लोक-जीवन, इतिहास, साहित्य, कलाकौशल आदि का सामाजिक ज्ञान प्राप्त कर सके। अनुवाद के दो भागों में व्याकरणिक रचना की सामान्य रीतियाँ हिन्दी में समझाई गई हैं और साथ-साथ अनुवाद के लिए अभ्यास भी दिए गए हैं। अंतिम दो पुस्तकें अपठित हैं। प्रारंभिक पुस्तक में दिया गया नागरी लिप्यन्तरण तथा चारों पाठ्य-पुस्तकों के अन्त में दी गई शब्दार्थ सूचियाँ इन पुस्तकों की उपयोगिता को बढ़ा देती हैं।

हम आशा करते हैं कि हिन्दी भाषा-क्षेत्र में इन पुस्तकों का समुचित उपयोग होगा और सभा को इस दिशा में प्रोत्साहन मिलेगा।

हैदराबाद
20-3-1968

अध्यक्ष
दक्षिण भारत हिन्दी प्रचार सभा (आंध्र)

विशेष सूचनाएँ

1. तेलुगु स्वरांत भाषा है। राम्, भीम्, देश्–जैसा व्यंजनांत उच्चारण इसमें नहीं होता। शब्दों के अंत में तथा मध्य में आनेवाले 'अ' स्वर का पूरा पूरा, मुँह खोलकर, उच्चारण किया जाता है। उच्चारण के इस भेद पर ध्यान देना आवश्यक है।

2. 'ऋ' का उच्चारण तेलुगु में 'रु' जैसा होता है। अतः 'ऋण', 'ऋषि', 'कृष्ण'–जैसे शब्द 'रुण', 'रुषि', 'क्रुष्ण'–बोले जाते हैं।

3. 'ए' और 'ओ' हिन्दी में दीर्घ स्वर हैं। तेलुगु में इन दीर्घ स्वरों के अतिरिक्त इनके ह्रस्व रूप भी मौजूद हैं। ఎ, ఒ तेलुगु लिपि में ह्रस्व अक्षर हैं, तथा ఏ, ఓ दीर्घ। नागरीलिपि में व्यक्त करने के लिए इन पुस्तकों में ఎ के लिए ऍ तथा ఒ के लिए ऒ के संकेतों का उपयोग किया गया है। हिन्दी के **एहसान, एकायक** आदि शब्दों में ह्रस्व ए (ఎ) तथा **ओसारा, सोनार, लोहार** जैसे शब्दों में ह्रस्व ओ (ఒ) का उच्चारण होता है।

4. व्यावहारिक तेलुगु की कुछ क्रियाओं में 'आ' की एक विशेष प्रकार की ध्वनि उच्चरित होती है। नागरी और तेलुगु लिपियों में इस के लिए कोई चिह्न न होने से इन पुस्तकों में जगह-जगह अक्षर के नीचे एक छोटी लकीर देकर संकेत किया गया है; जैसे చెప్పాడు, అమ్మాడు **चेप्पाडु, अम्माडु**। अंग्रेजी के **Taxi** (टैक्सी) **Atom** (ऐटम) के **a** में वही विशेष ध्वनि सुनाई देती है। इस विशेष उच्चारण पर ध्यान देना चाहिए।

5. (तालव्य) च, ज (చ జ) के अतिरिक्त तेलुगु में दन्त्य उच्चारणवाले च़, ज़ (ౘ ౙ) भी प्रचलित हैं। ये ध्वनियाँ मराठी में भी पाई जाती हैं। ౘ ౙ का यह भिन्न उच्चारण तेलुगु में मुख्य माना जाता है। यद्यपि कुछ वर्षों से ౘ ౙ की शिरोरेखा तेलुगु की लेखन प्रणाली से उठती जा रही है, प्रस्तुत पाठ्य पुस्तकों में पाठकोंके लाभार्थ यह संकेत यथासंभव रखा गया है। इस के लिए नागरी में च़, ज़ के नीचे बिंदी दी गई है।

6. तेलुगु वर्णमाला में साधारण 'र' (ర) के अतिरिक्त कुछ घर्षण ध्वनिवाला ऱ (ఱ) भी मौजूद है। परंतु इन पाठ्य

पुस्तकों में द्वित्व .र (ఱ) को छोड़कर अन्यत्र साधारण र (ర) का ही उपयोग हुआ है।

7. दन्त्य ल (ల) के अलावा तेलुगु में मूर्धन्य ळ (ళ) का भी उपयोग विस्तार से होता है। मराठी की लिपिमाला में इस के लिए ळ अक्षर विद्यमान है। कला, महिला, वेला ताल- जैसे संस्कृत शब्द तेलुगु में कळ (కళ) महिळ (మహిళ) वेळ (వేళ) ताळं (తాళం) बन जाते हैं।

8. "श" (శ) का उच्चारण हिन्दी में "ष" (ష) जैसा होता है। (उदा: शरबत्, तमाशा, शाम) परंतु तेलुगु में इस का शुद्ध तालव्य उच्चारण ही होता है, मूर्धन्य नहीं।

9. प्रथम पुस्तक में दी गई लिपि संबंधी सामग्री से लाभ उठाने पर विद्यार्थी तेलुगु लिपि अच्छी तरह सीख सकते हैं जिससे बिना नागरी लिप्यंतरण के ही दूसरी पुस्तक पढ़ना आसान हो जायगा।

10. प्रथम दो पुस्तकों के हर पाठ में रचना के जो ढाँचे (**Structures**) प्रस्तुत किये गये हैं, उनके नमूने पर अध्यापक अभ्यास-वाक्यों की संख्या बढ़ा सकते हैं। इसके द्वारा रचना तथा बोलने की शक्ति सुदृढ़ हो जायेगी।

11. 'रचना और अनुवाद' के दोनों भागों में दिये गये अभ्यास के वाक्य नमूने के तौर पर हैं। अध्यापक उनकी संख्या आवश्यकतानुसार बढ़ा सकते हैं। उनका मौखिक अभ्यास अधिक लाभकारी होगा।

12. तीसरी तथा चौथी पुस्तकों में वेमना, सुमति तथा कृष्ण-शतक से दिये गये पद्य प्राचीन साहित्यिक शैली के नमूने हैं; गेय पद आधुनिक व्यावहारिक शैली के हैं। शतकों के पद्य कंठस्थ करने योग्य हैं।

13. यद्यपि व्यवहारिक तेलुगु में संधि विधान का पालन नहीं होता, फिर भी दो-एक नियम ऐसे हैं जिनका पालन साधारण वक्ता भी अनजाने ही कर लेता है। जब दो शब्द एकसाथ बोले जाते हैं, तब इस भाषा की प्रकृति के अनुसार दूसरे शब्द के प्रथम स्वर का आगम पिछले शब्द के अन्तिम स्वर की जगह हो जाता है। जैसे

నీకు + ఎందుకు (नीकु + एँदुकु) मिलकर నీకెందుకు (नीकेंदुकु) हो जाता है। इसी प्रकार ఎక్కడ + ఉన్నది = ఎక్కడున్నది (एक्कड + उन्नदि = एक्कडुन्नदि); అవును + ఔను – అవునౌను (अवुनु + औनु = अवुनौनु)। शब्द के साथ प्रत्यय आदि जोड़ते समय भी ऐसा ही स्वरपरिवर्तन होता है, जैसे: నవ్వుతు + ఉన్న = నవ్వుతున్న (नव्वुतु + उन्न = नव्वुतुन्न) చెప్పు + అక = చెప్పక, (चेप्पु + अक = चेप्पक), కొట్టు + ఇంచు + కొట్టించు (कोट्टु + इंचु = कोट्टिंचु) इस विधान को "पररूप संधि" कहते हैं।

14. రా<u>బో</u>వు (राबोवु), తిన<u>గ</u>లను (तिनगलनु), చెప్ప<u>ద</u>గిన (चेप्पदगिन) इन शब्दों में रेखांकित బో, గ, ద संधि के कारण से बदले हुए वर्ण हैं; उनका विभजन यों होगा :— రాన్ + పోవు = రాబోవు (रान् + पोवु = राबोवु), తినన్ + కలను = తినగలను तिनन् + कलनु = तिनगलनु), చెప్పన్ + తగిన = చెప్పదగిన (चेप्पन् + तगिन = चेप्पदगिन) इस रीति को "द्रुत संधि" कहा जाता है। संधि की इन दो रीतियों को अच्छी तरह समझना चाहिए।

15. व्यावहारिक तेलुगु भाषा संयोगावस्था (**Synthesis**) की प्रक्रिया से प्रभावित होती जा रही है। इस कारण साधारण पाठक को शब्दों के पूर्व रूप जानना कठिन हो जाता है। जैसे —తీసికొన్నాం = తీసి + కొని + నాము, నేర్చుకోవాల్సింది = నేర్చు + కొన + వలసి + నది, చేసెయ్యాలి = చేసి + వేయ + వలె, తినేశాడు = తిని + వేసి + నాడు. भाषा सीखनेवालों को व्यावहारिक रूपों के साथ शब्दों के स्वरूप को भी जानना प्रयोजनकारी होगा।

16. अन्य संकेतों का विवरण :— క్రి. ధా = క్రియాధాతువు क्रि. धा. = क्रियाधातु। वि = विशेषण। क्रि. वि. = क्रिया विशेषण; ए. व. = एकवचन। ब. व. = बहुवचन। महत् लिं. = मनुष्यों में पुरुष बोधक लिंग। महती = मनुष्यों में स्त्री बोधक लिंग; अमहत् लिं. = अप्राणिवाचक—वृक्ष, पशु पक्षी आदि का लिंग।

—:o:—

మొదటి పాఠం



ఇందిర : రా శారదా ! కూర్చో. కులాసాగా ఉన్నావా ?

శారద : కులాసాగానే ఉన్నాను.

ఇంది : ఎక్కడినించి వస్తున్నావు ?

శార : కాలేజినించి వస్తున్నాను.

ఇంది : ఈమధ్య జయలక్ష్మి కనిపించిందా ?

శార : అబ్బే ! లేదు. ఆమధ్య ఒకసారి కనిపించింది.
బజారునుంచి వస్తూ కనిపించింది,

ఇంది : ఇక్కడికి రావటానికే తీరిక లేదా ?

శార : ఉద్యోగంచేస్తున్నది కదా ! అందువల్ల తీరిక ఉండదు.

ఇంది : కొన్నాళ్ళు ఉద్యోగం రాక బాధపడింది, ఇప్పుడు తీరిక లేక బాధపడుతున్నది.

శార : నిజమేలే. ఇంకా విశేషాలేమిటి ?

ఇంది : ఏమున్నాయి ? అంతా మామూలే.

శార : మీ అమ్మగారు ఏంచేస్తున్నారు ?



ఇంది : రేడియో వింటూ పత్రిక చదువుతున్నది.

శార : మీ తమ్ముడు ఏడి ?

ఇంది : వాడు దొడ్లో ఆడుతున్నాడు.

శార : మీ చెల్లెలు (ఏది) ? చదువుకొంటూ ఉందా ?

ఇంది : అఁహఁ చదువుకోకుండా పాటలు పాడుతున్నది.

శార : అన్నట్టు, శారదా ! ఇవాళ సినిమాకు వెళ్దామా ?

ఇంది : సరే వెళ్దాం. కాని ఒకసారి బజారుకు వెళ్ళాలి.

శార : ఏం కొంటావు ? చీరలా నగలా ?

ఇంది : చీరలూకాదు, నగలూకాదు. గాజులూ, రిబ్బన్లూ.

శార : అయితే, వెళ్తూవెళ్తూ దారిలో కొందాం.

ఇంది : సినిమాకు టైమ్ ఉంటుందా ?

శార : ఆరున్నరదాకా టైమ్ ఉంది. దార్లో అవి కొనుక్కొంటూ, నడుస్తూ వెళ్దాం.

ఇంది : అయితే సరే. పద.

అభ్యాసం

(అ) వెళ్ళు (ధాతువు) — వెళ్తూ (శత్రర్థకరూపం)

వచ్చు ,, వస్తూ ,,

ఇదేవిధంగా ఈకింది క్రియలకు శత్రర్థకరూపాలు రాయండి :

చూచు; నడుచు; పరిగెత్తు; తన్ను; మాట్లాడు.

(ఆ) చదువుతూ × చదవకుండా (వ్యతిరేకరూపం)

వింటూ × వినకుండా (వ్యతిరేకరూపం)

ఇదే మాదిరి కింది క్రియలకు వ్యతిరేకరూపాలు రాయండి:

వస్తూ × చూస్తూ ×

కొడుతూ × చేస్తూ ×

వేస్తూ × పోతూ ×

(ఇ) వస్తూవస్తూ—వాక్యం: ఇంటికి వస్తూవస్తూ నేను దారిలో కూరలు కొన్నాను.

ఈవిధంగానే కింది మాటలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.

1. తింటూతింటూ 2. పరిగెత్తుతూపరిగెత్తుతూ 3. వింటూ వింటూ.

రెండో పాఠం



రాజు : నమస్కారం మూర్తిగారూ!

మూర్తి : నమస్కారమండి! రండి. మిమ్మల్ని చూసి చాలా రోజులు అయింది.

రాజు : అవునండి. ఈమధ్య ఊళ్ళో లేను.

మూర్తి : ఎక్కడికి వెళ్ళారు?

రాజు : మా ఊరు వెళ్ళి వచ్చాను.

మూర్తి : అలాగా! మీరు వచ్చి ఎన్నాళ్ళయింది?

రాజు : నాలుగు రోజులయింది.

మూర్తి : అలాగా ! మీ ఊళ్ళో ఎన్నాళ్ళు ఉన్నారు ?

రాజు : నెల రోజులు ఉండి వచ్చాను.

మూర్తి : చెప్పకుండా వెళ్ళారే !

రాజు : తొందరపనిమీద వెళ్ళానులెండి. సుబ్బారావుగారు ఇంట్లో ఉన్నారా ?

మూర్తి : ఉన్నారండి. ఇప్పుడే ఇంటికి వచ్చి భోంచేసి ప(o)డుకొన్నారు.

రాజు : అలాగా ! వారిని కలిసి చాలా రోజులయింది. వారికి ఇప్పుడు ఒంట్లో ఎలాఉంది ?

మూర్తి : ఇప్పుడు కాస్త నయం. వైద్యుడిదగ్గర మందు తీసుకొంటున్నారు

రాజు : ఏం మందు ? ఇంగ్లీషుమందా ? తెలుగుమందా ?

మూర్తి : తెలుగుమందే ! ఆయుర్వేదంమీద ఆయనకు నమ్మకం ఎక్కువ

రాజు : ఆయుర్వేదంలో కూడా మంచి మందులే ఉన్నాయిలెండి.

మూర్తి : అవునౌను వాడి చూడాలి.

రాజు : మరి వెళ్ళివస్తాను.

మూర్తి : ఆగండి. మామగారిని లేపుతాను.

రాజు : అబ్బెబ్బే ! వద్దులెండి. మళ్ళీ వస్తాను.

మూర్తి : అరుగో ! ఆయనే లేచివచ్చారు.

రాజు : నమస్కారమండి, సుబ్బారావుగారూ !

సుబ్బా : నమస్కారమండి, బాగున్నారా ?

రాజు : ఏదో ఇలా ఉన్నాం. తమర్ని ఒకసారి చూసి వెళ్ళాలని వచ్చాను.

సుబ్బా : ఈ మధ్య మమ్మల్ని మరిచిపోయారు.

రాజు : అఁహఁ. తమరు అలా అనకండి. తమ విషయంలో నాకు మరుపు ఉండదు.

సుబ్బా : ఆ మాట చాలు పిల్లలు చదువుకొంటున్నారా ?

రాజు : ఆ ! పెద్దవాడు అయిదో తరగతి చదువుతున్నాడు. రెండో వాడు రెండులో ఉన్నాడు. అమ్మాయి ఇంకా చిన్నది.

సుబ్బా : అలాగా ! బాగుంది, ఈమధ్య నేను జబ్బుపడి లేచాను. తెలుగుమందు తెప్పించి పుచ్చుకొంటున్నాను.

రాజు : ఆ సంగతే మూర్తిగారు చెబుతున్నారు.

సుబ్బా : జబ్బు తెలుసుకోటానికి ఇంగ్లీషుడాక్టర్లు తికమకపడ్డారు. అప్పుడు తెలుగువైద్యుణ్ణి పిలిపించి మందు తీసుకోటం ప్రారంభించాను.

రాజు : మంచిదండి. సెలవు తీసుకొంటా(ను).

సుబ్బా : అప్పుడే ?

రాజు : మళ్ళీ తమ దర్శనం చేస్తాను. సెలవు.

సుబ్బా : మంచిది. వెళ్ళిరండి

రాజు : మూర్తిగారూ ! వస్తాను.

మూర్తి : మంచిదండి. ఉంటాను.

అభ్యాసం

(అ) చూసి (క్త్వార్థకం) × చూడక (వ్యతిరేకరూపం)
వచ్చి ,, × రాక ,,
తెలుసుకొని ,, × తెలుసుకోక ,,
ఈ కింది ధాతువులకు క్త్వార్థకం, దాని వ్యతిరేకరూపం రాయండి :
చేయు ; పడు ; పోవు ; ఇచ్చు ; లేచు ; వెళ్ళు.

(ఆ) ఈ కింది మాటల్ని సరిఅయిన వాక్యాల్లో అమర్చండి :

ఉదా : ఈ పుస్తకం	చదివి	ఇవ్వండి.
1. ఆవకాయ	తెలుసుకొని	చూడండి.
2. వాళ్ళిద్దరూ సినిమా	విని	వచ్చారు.
3. విషయం	తిని	మాట్లాడండి.
4. రేడియోలోపాట	చూసి	చెప్పండి.
5. నేను హైదరాబాదు	వచ్చి	ఏడాది అయింది.

(ఇ) లేచు — లేపు (ప్రేరణార్థకం)
పిలుచు — పిలిపించు ,,
చూచు — చూపించు ,,

(ఈ) ఈకిందివాటిని మీ సొంత వాక్యాల్లో ప్రయోగించండి :
ఈమధ్య ; చెప్పకుండా ; కాస్త ; తినవద్దు ; పుచ్చుకొను ; ఏడ్చిఏడ్చి; చూసిచూసి.

మూడో పాఠం

సుశీల : వదినా ! సులోచన ఇంతా రాలేదు. ఏం చేద్దాం ?

మాధవి : వస్తూ ఉంటుందమ్మా !

సుశీ : అప్పుడే చీకటిపడుతూ ఉంది.

మాధ : సులోచన వచ్చాక అందరం గుడికి వెళ్దాం.



సుశీ : ఆమె వచ్చినతరవాతా ?

మాధ : అవును. ఏం ?

సుశీ : ఆలస్యం అవుతుంది.

మాధ : అయితే మనమే వెళ్దాం ! పాపను పిలు, కొత్తగౌను తొడుగుతాను.

సుశీ : పాపా ! పాపా !

పాప : ఎందుకత్తా ?

సుశీ : గౌను తొడుక్కో, గుడికి వెళ్దాం.

పాప : నేను రాను. నాన్న వచ్చాక వస్తాను.

సుశీ : మీ నాన్న ఇప్పుడు రాడే ! మనం వెళ్ళాక వస్తాడు.

పాప : నాన్న వచ్చినతరవాతే వస్తాను.

సుశీ : అలా కాదమ్మా ! ఇప్పుడే వెళ్దాం. నా బంగారు తల్లివి. రా. కొత్తగౌను తొడుగుతాను.

పాప : నేను రాను, పో !

సుశీ : గౌను తొడిగాక నీకు చాకిలెట్లు పెడతానే.

పాప : నాకేమీ వద్దు. నువ్వే తిను.

సుశీ : నేను తిన్నాక నీకు మిగలవు !

మాధ : అదుగో ! సులోచన వచ్చింది.

సుశీ : అయితే మనం వెళ్ళిపోదాం.

మాధ : రావే పాపా !

పాప : నేను నాన్నతోనే వస్తాను.

ధ : నా మాట విను తల్లీ !

సుశీ : అడుగో! అన్నయ్యకూడా వచ్చేశాడు.

మాధ : అమ్మయ్య! సమయానికి వచ్చావు.

పాప : నాన్నా!

నాన్న : రా పాపా!

పాప : మనం ఇద్దరం గుడికి వెళ్దాం నాన్నా! వీళ్ళు వద్దు.

నాన్న : సరేనమ్మా! మనమిద్దరమే వెళ్దాం. వీళ్ళు ఎవ్వరూ వద్దు. నేను బట్టలు మార్చుకొన్నాక వెళ్దాం. ఏం?

పాప : సరే.

అభ్యాసం


(అ) "నీవు వచ్చినతరవాత నేను వస్తాను" — ఈ వాక్యంలో 'వచ్చిన తరవాత' అనంతర్యార్థకం. 'వచ్చాక' దీనికి ఇంకొక రూపం.

ఇలాగే: తిన్నతరవాత—తిన్నాక; వెళ్ళినతరవాత—వెళ్ళాక.

ఈకింది ఖాళీలు అనంతర్యార్థక రూపాలతో నింపండి:

1. నువ్వు డబ్బు......నేను వెళ్తాను. [ఇచ్చు]
2. నేను జీతం......పుస్తకాలు కొంటాను. [తీసుకొను]
3. మనకు స్వరాజ్యం......బాధ్యతలు పెరిగాయి. [వచ్చు]
4. పాలు.........పాప పడుకొన్నది. [తాగు]
5. వార్తలు.........నేను చదువుకొంటాను. [విను]
6. గంట............రైలు వస్తుంది. [కొట్టు]
7. వాడు అన్నం.........నిద్రపోతాడు. [తిను]
8. పని.........నేను ఇంటికి వస్తాను. [అవు]

నాలుగో పాఠం



ప్రసాద్ : అన్నయ్యా ! నాకు ఒక రూపాయి రావాలి.

సత్యమూర్తి : నాదగ్గర లేదురా ! అమ్మని అడిగితే ఇస్తుంది.

ప్రసా : నేను అమ్మని అడగను.

సత్య : అడగకపోతే ఎవరు ఇస్తారు ?

ప్రసా : పోనీ, అర్ధరూపాయి ఇయ్యి !

సత్య : నాదగ్గర లేకపోతే ఎలా ఇస్తాను ? నాజేబులో ఉంటే తీసుకో.

ప్రసా : జేబులో ఉండకపోతే ఎక్కడ ఉంటుంది ? నాన్నగారి పర్సు ఎక్కడుంది ?

సత్య : బీరువా తెరిస్తే కనబడుతుంది.

ప్రసా : అమ్మకి తెలిస్తే తిడుతుంది.

సత్య : అమ్మకి తెలియకుండా తీస్తావా? తెలిసే పడు. నా దగ్గిర మాత్రం లేవు.

ప్రసా : అయితే, అమ్మ ఎక్కడుంది?

సత్య : వంటింట్లో ఉంది. పనిఅయితే బయటికి వస్తుంది. లేకపోతే పిలిస్తే పలుకుతుంది.



ప్రసా : నువ్వు అమ్మని అడిగి నాకు ఇయ్యి.

సత్య : నువ్వే అడుగు.

ప్రసా : నాన్నగారు ఏంజేస్తున్నారు?

సత్య : ఏదో చదువుకుంటున్నారు. ఏం? బీరువా తెరుస్తావా? చప్పుడయితే లేచి వస్తారు.

ప్రసా : చూస్తే చంపేస్తారు! ఇప్పుడు ఏంజేస్తే బాగుంటుంది?

సత్య : రూపాయి ఇస్తే ఏంచేస్తావురా ?

ప్రసా : ఏంచేస్తే నీ కెందుకు ?

సత్య : సూరితో కలిసి సినిమాకు వెళ్తావు. అవునా ?

ప్రసా : వెళ్తే ఏం ?

సత్య : ఈవానలో తడిస్తే జబ్బుచేస్తుంది.

ప్రసా : ఫరవాలేదు.

సత్య : నాన్నగారు కొడితే ఒత్తం విరుగుతుంది.

ప్రసా : అయ్యబాబోయ్ ! అయితే, సినిమావద్దు, గినిమావద్దు.

సత్య : పావలా ఇస్తే ఏంచేస్తావురా ?

ప్రసా : పావలా ఉంటే పకోడీలు కొంటాను. నీకు సగం, నాకు సగం.

సత్య : అయితే సరే ! ఇదుగో, తీసుకో.

అభ్యాసం

అమ్మ(ధాతువు)-అమ్మితే(చేదర్థకం) × అమ్మకపోతే(వ్యతిరేకరూపం)

'నువ్వు అమ్మితే నేను కొంటాను'

'నువ్వు అమ్మకపోతే నేను కొనను'

ఇదే విధంగా ఈకింది వాక్యాలకు వ్యతిరేకచేదర్థక రూపాలు రాయండి:

1. నేను పిలిస్తే వాడు వస్తాడు.
2. నువ్వు చెబితే ఆమె పోతుంది.
3. ఆయన కొడితే వాడు ఏడుస్తాడు.
4. నాతో వస్తే నీకు నాటకం చూపిస్తా.
5. డబ్బు ఉంటే సినిమాకు వెళ్ళు.
6. నువ్వు పడుకొంటే నిద్రపడుతుంది.

అయిదో పాఠం



శ్రీపతి : ఏమండి మల్లయ్యగారూ ! ఇవ్వాళ సినిమాకు వెళ్దామా ?

మల్లయ్య : ఏ సినిమాకు వెళ్దాం ?

శ్రీప : మంచి సినిమా ఒకటి చెప్పండి.

మల్ల : నేను చెప్పినా మీకు నచ్చాలి !

శ్రీప : మీకు నచ్చితే నాకు నచ్చినా, నచ్చకపోయినా పరవాలేదు.

మల్ల : అయితే సరే. మీ ఇంట్లో ఎందరొస్తారు ?

శ్రీప : ఎందరు వచ్చినా పరవాలేదు. అందరం వెళ్దాం.

మల్లి : తెలుగుసినిమాకే వెళ్దామా ?

శ్రీప : తెలుగు అయినా సరే, హిందీ అయినా సరే ! మీరు ఏది అంటే అదే చూద్దాం.

మల్లి : అయితే తెలుగుసినిమా 'మల్లీశ్వరి'కి వెళ్దాం ; 'మల్లీశ్వరి' పాత చిత్రమే. కాని, బాగుంటుంది. 'రాహత్‌మహల్'లో ఉంది

శ్రీప : మనకు టైమ్ ఉంటుందా ? రిక్షాలో వెళ్ళినా పావుగంట పడుతుంది.

మల్లి : నడిచివెళ్ళినా సమయానికి చేరుకుంటాం.

శ్రీప : సినిమా ప్రారంభిస్తే మనకు డబ్బు నష్టం.

మల్లి : ప్రారంభించినా పరవాలేదు. 'న్యూస్‌రీలు' అవుతూ ఉంటుంది.

శ్రీప : ఆ మాట మీరు చెప్పకపోయినా నాకు తెలుసు.

మల్లి : అయితే నడవండి. ఆలస్యం చెయ్యకండి.

అభ్యాసం

(అ) 1. వాణ్ణి *చంపినా* పాపంలేదు.

2. నాకు *చెప్పినా* అర్థంకాదు.

3. చింత *చచ్చినా* పులుపు చావదు.

పై వాక్యాల్లో ఇటాలిక్స్‌లో ఉన్న మాటలు అప్యర్థకాలు.

పక్క కోష్ఠకంలో ఉన్న క్రియలకు అప్యర్థకాలు ఉపయోగించి ఈ వాక్యాలు పూర్తి చెయ్యండి ;

ఉదా : పాట *విన్నా* తిరిగి పాడటం కష్టం.

1. నువ్వు......ఆయన కనిపించడు. [వెళ్ళు]

2. అతను......మనతో మాట్లాడడు. [వచ్చు]

3. ఎంత......కొంత దాసులే. [నేర్చు]

4. వాడికి......తెలియదు. [చెప్పు]

5. మొద్దుకు......అర్థంకాదు. [చదువు]

6. దున్నపోతును.........కదలదు. [కొట్టు]

7. మొండివాడికి.........బుద్ధిరాదు. [తిట్టు]

8. చెవిటివాడు.........పలకడు. [పిలుచు]

[ఆ] చేయు — చేయించు [ప్రేరణార్థకం]

దీని మాదిరిగానే ఈ కింది క్రియలకు ప్రేరణార్థకాలు రాయండి :

రాయు; తోయు; తన్ను; తిట్టు; కొట్టు; పాడు; మాట్లాడు; చెప్పు; లాగు; తొడుగు; పరిగెత్తు; చదువు.

ఆరో పాఠం

మన దేశంలో హిందీ తరవాత ఎక్కువమంది తెలుగుభాషే మాట్లాడతారు. తెలుగు మాట్లాడేవాళ్ళు తెలుగువాళ్ళు. ఆంధ్రులన్నా తెలుగువాళ్ళే. వీళ్ళు సుమారు నాలుగుకోట్లమంది ఉంటారు. ఆంధ్రుల రాష్ట్రం ఆంధ్రప్రదేశం. ఇది దక్షిణభారతదేశంలో ఉంది.

భారతదేశంలో ప్రత్యేకమైన భాషారాష్ట్రంకోసం మొట్టమొదట ఆందోళనచేసినవాళ్ళు ఆంధ్రులు. రమారమి పదిహేనేళ్ళక్రితం, అంటే పంధొమ్మిదివందల ఏభయ్మూడో సంవత్సరంలో అక్టోబరు ఒకటో తేదీన ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. కాని తెలుగు మాట్లాడే ప్రదేశాలు అన్నీ దీంట్లో చేరలేదు. అప్పుడు, పదకొండు జిల్లాలు మాత్రమే ఉండేవి. తరవాత, 1956 నవంబరులో భారతప్రభుత్వం, రాష్ట్రాలను పునర్విభజన చేసింది. అప్పుడు ఆంధ్రులు, ఇరవై జిల్లాలతో ఆంధ్ర ప్రదేశం ఏర్పాటుచేసుకొన్నారు. వీటిని అన్నిటినీ కలిపి, మూడు మండలాలుగా గుర్తిస్తారు. అవి ఏమిటంటే, కోస్తాప్రాంతం, తెలంగాణా, రాయలసీమ. కోస్తాప్రాంతం అంటే తూర్పుసముద్రాన్ని ఆనుకొని ఉన్న జిల్లాలు. ఇది బాగా అభివృద్ధిచెందింది. తెలంగాణా అంటే పూర్వం హైదరాబాదురాజ్యంలో ఉన్న పశ్చిమప్రాంతం. తెలంగాణం, రాయలసీమ వెనకబడ్డ ప్రాంతాలు.

ఆంధ్రప్రదేశానికి రాజధాని హైదరాబాదు. హైదరాబాదులో కొంతమంది ఉర్దూ కూడా మాట్లాడతారు. అంతేకాకుండా, మరాఠీ, అరవం, కన్నడం, పంజాబీ, బెంగాలీ మొదలయిన భాషలు మాట్లాడే

వాళ్ళుకూడా కొద్దిమంది నివసిస్తున్నారు. కొందరు ఇక్కడ ఇళ్ళు కట్టుకొని స్థిరపడ్డారు.

ఆంధ్రుల రాజధాని అందమయిన నగరం. శీతోష్ణస్థితి కూడా బాగుంటుంది. ఈ నగరంలో తప్పకుండా చూడవలసినవి, తెలుసుకో వలసినవి కొన్ని ఉన్నాయి. మొదటిది సాలార్‌జంగ్ మ్యూజియం,



రెండోది చార్మినార్, మూడోది గోల్కొండకోట. తరవాత, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైకోర్టు, ఉస్మానియా ఆసుపత్రి, హుసేన్‌సాగర్ చెరువు చెప్పుకోదగ్గవి. ఇటీవల మీర్‌ఆలంచెరువుదగ్గర జాతీయ జంతు ప్రదర్శనశాల ఒకటి నిర్మాణంచేశారు. ఎవరయినా హైదరాబాదు వస్తే ఇవన్నీ చూడకుండా ఉండరు.

అన్నట్టు, హైదరాబాదు రాజధాని ఒకటే నగరంగాదు. సికిందరాబాదుకూడా దాంతో కలిసిపోయే ఉన్నది. కనక, ఈరెండింటినీ కలిపి జంటనగరాలని పిలుస్తారు. సికిందరాబాదు దగ్గర "రాష్ట్రపతి నిలయం" ఉంది. మొత్తంమీద, ఈ మహానగరం ఉత్తర దక్షిణ దేశాల భాషలు, సంస్కృతులు ఒకటిగా కలిసిఉన్న చోటు. ఒకసారి

మీరు ఆంధ్రప్రదేశానికి వస్తే ఇవన్నీ చక్కగా చూడగలుగుతారు. రాకపోకలు ఉంటేనే పరస్పరం చుట్టరికాలు ఏర్పడటం, వృద్ధి పొందటం సాధ్యమవుతుంది గదా!

అభ్యాసం

[అ] ఈ కింది సంయుక్త క్రియలు గమనించండి :

బాధపడు — జబ్బుపడు — తికమకపడు

చిరాకుపడు — కనబడు — వెనకబడు

స్థిరపడు — మరచిపోవు — వెళ్ళివచ్చు

కలిసిపోవు — బాగుండు — నిద్రపోవు

ఇచ్చేయు — చంపేయు — కలిసిఉండు

[ఆ] కింద ఇచ్చిన పదాల్లో సహాయక క్రియల ప్రయోగాన్ని తెలిసికొని సొంత వాక్యాల్లో వాడండి.

చదువుకొను — తెలుసుకొను — కలుసుకొను

తీసుకొను — పుచ్చుకొను — తొడుక్కొను

మార్చుకొను — పడుకొను — చేరుకొను

చేసుకొను — అనుకొను — చెప్పుకొను

చూడవలయు — చూడవచ్చు — చూడగలుగు

[ఇ] పై పట్టికలో ఉన్న క్రియలకు సమానార్థక ప్రయోగాలు హిందీలో ఎన్ని ఉన్నాయో పరిశీలించండి.

ఏడో పాఠం

శివశర్మ : అప్పారావుగారూ! మీరు చెప్పిన మాట అక్షరాలా నిజం

అప్పారావు : ఏమిటది ?

శివ : దక్షిణదేశ భాషల్లో తెలుగుకు ఒక ప్రత్యేకత ఉంది.

అప్పా : అవును. అది అందరూ ఒప్పుకొన్న విషయమే. జె.బి.ఎస్. హాల్డేన్ అన్న మాట విన్నారా ?

శివ : లేదు. వినని సంగతులు వినటం మంచిదే. చెప్పండి.

అప్పా : ఆయన ఏమన్నారంటే, "ఉన్నత శాస్త్రీయ విద్యాబోధనకు, సాంకేతిక విద్యాబోధనకు, తగిన పదాలను తెలుగుభాష చక్కగా తయారుచేసుకొంటుంది. లేని పదాలను ఇతర భాషలనుంచి కూడా చాలా తెచ్చుకొంటుంది. విదేశాల్లో తయారయిన సరుకులను బహిష్కరించినట్లు విదేశీ పదాలను బహిష్కరించలేం. ఈవిధంగా చూస్తే, తెలుగుభాష ఎంతో అభివృద్ధిచెందింది. జాతీయభాషకు అవసరమయిన లక్షణాలు అన్నీ తెలుగులో ఉన్నాయి" అని అన్నారు.

శివ : నిజమే! పదకొండో శతాబ్దంలో రాసిన మీ భారతం కొంచెం చదివాను తెలుగు కవిత్వం బాగుంటుంది.

అప్పా : మీరు చదివిన భాగం ఏది ?

శివ : శకుంతల కథ. నన్నయగారు రచించింది చాలా బాగుంది.

అప్పా : ఔను, అందుకేకదూ, "వింటే భారతం వినాలి, తింటే గారెలు తినాలి" అంటారు మావాళ్ళు.

శివ : భారతంలో నేను చదివిన భాగం చాలా కొద్ది, చదవని భాగమే ఎక్కువ.

అప్పా : అభిరుచి ఉన్నవాళ్ళు తప్పకుండా చదువుతారు. ఇవాళ కాకపోతే రేపు.

శివ : ఏదో లెండి! నా చదువు ఎంత!

అప్పా : పరవాలేదు! కొద్దికొద్దిగా ప్రయత్నించండి

అభ్యాసం

[అ] 1. అడగనివాడికి అమ్మయినా పెట్టదు.
2. పిలవని పేరంటానికి పోవద్దు.
3. అరువు ఇవ్వనివాడు అప్పనంగా ఇస్తాడా?
4. చెప్పనిమాటంటే ఉలుకు ఎక్కువ.
5. చేసిన పాపం చెబితే పోతుంది,
6. పెట్టిన వాళ్ళకు ఒక దండం, పెట్టనివాళ్ళకు రెండు దండాలు,

పై వాక్యాల్లో ధాత్వర్థక క్రియాజన్య విశేషణాలను గుర్తించండి.

[ఆ] అడిగిన	×	అడగని	(వ్యతిరేక రూపం)
పిలిచిన	×	పిలవని	(,,)
ఇచ్చినవాడు	×	ఇయ్యనివాడు	(,,)

ఈ కిందివాటికి వ్యతిరేక రూపాలు రాయండి :


ఉన్నమాట ; చేసినపని ; కొన్నవస్తువు ; వచ్చినచుట్టం ; విన్నసంగతి.

[ఇ] చూడగలం	×	చూడలేం	(వ్యతిరేకార్థకం)
చెయ్యగలను	×	చెయ్యలేను	(,,)

ఈ కిందివాటికి వ్యతిరేకార్థకాలు రాయండి :

రాగలవు ; తినగలడు ; తేగలడు ; రాయగలం ; ఇయ్యగలను ; చెప్పగలను.

ఎనిమిదో పాఠం



వరలక్ష్మి : మా అబ్బాయి మీ అబ్బాయిని కొట్టాడా వదినగారూ ?

శాంత : ఆఁ ! పరవాలేదులెండి ! చిన్నవాళ్లు అలా కొట్టుకొంటూనే ఉంటారు.

వర : చిన్నవాడేమిటండీ, పదేళ్ళు వచ్చాక ?

శాంత : తెలిసీతెలియని వయస్సు మరి !

వర : తెలియకపోవటం ఏమిటి ? పొగరుబోతుతనం.

శాంత : తెలివి వచ్చీరాని ఈడులో పిల్లలంతా అలాగే ఉంటారు.

వర : వెధవ ! నా ప్రాణం తీసేస్తున్నాడు.

శాంత : కొంతవరకూ భయం చెప్పాలి. కొంతమట్టుకు చూసీ చూడనట్టు ఉండాలి తల్లిదండ్రులందరూ పిల్లలతో ఇలాగే అవస్థపడాలి.

వర : వీడు పెరిగి, పెద్దవాడు అవాలి; నా మనస్సు కుదుటపడాలి!

శాంత : ఏం భయంలేదు. అతనే బుద్ధిమంతుడవుతాడు. మీవాడు మావాణ్ణి కొట్టినట్టుకూడా నాకు తెలియదు. ముందు మా పాపాయి చూసిందట. వచ్చీరాని మాటలతో చెప్పింది. వినీవిననట్టు ఊరుకొన్నాను. నేను లేచివెళ్ళి, వాళ్ళ అన్నయ్యను తీసుకొచ్చేదాకా నన్ను చంపేసింది.

వర : ఆ పాపకి ఉన్న బుద్ధి మా వెధవకి లేదు. వీపుమీద రెండు దెబ్బలు వేసేసరికి ఏడవటం ప్రారంభించాడు.

శాంత : కొట్టటం ఎందుకులెండి, ఇంకాస్త పెద్దయితే అతనికే జ్ఞానం వస్తుంది.

వర : ఏమో! మీ నోటి చలవవల్ల మా వెధవకి కాస్త బుద్ధి వస్తే అదే పదివేలు!

అభ్యాసం

[అ] ఈ కింద ఇచ్చిన జంటవాక్యాలను ఒక్కొక్క వాక్యంగా కలపండి :

ఉదా : అతనివి తెలిసిన మాటలు. } అతనివి తెలిసీతెలియని
,, తెలియని ,, } మాటలు.

1 ఇది నాకు వచ్చిన పాట. }
,, రాని ,, } ... ...

2. రంగడు తెలిసి మాట్లాడాడు. }
,, తెలియక ,, } ... ...

3. నేను వినినట్లు ఊరుకొన్నాను
   ,, విననట్లు ,, ...

4. శారద చూసినట్లు కనిపించింది
   ,, చూడనట్లు ,, ...

5. ప్రాణం పోయినట్లు ఉంది
   ,, పోనట్లు ,, ...

౭] తెలియు— తెలియటం × తెలియక పోవటం (భావవాచకం—దాని వ్యతిరేక రూపం)

వెళ్ళు— వెళ్ళటం × వెళ్ళక పోవటం (,,)

చూచు— చూడటం × చూడక పోవటం (,,)

ఈ కింది ధాతువులకు భావవాచకాలు, వాటి వ్యతిరేకరూపాలు రాయండి :

చదువు, ఆడు, పోవు, వచ్చు, అవు, తెచ్చు.

౮] తీసుకొచ్చేదాకా - తీసుకొనివచ్చేదాకా

తీసేస్తున్నాడు - తీసివేస్తున్నాడు

ఇంకాస్త - ఇంకకాస్త

పెద్దయితే - పెద్దఅయితే

చంపేసింది - చంపివేసింది

చూడనట్లు - చూడనిఅట్లు

ఈ కింది మాటలను విడదీసి రాయండి :

విశేషాలేమిటి; ఏమున్నాయి; తమ్ముడేడీ; ఎన్నాళ్ళయింది; ఉన్నారండీ;
నాకేమి; మనమిద్దరం; చెప్పడయితే; ఎందరొస్తారు.

తొమ్మిదో పాఠం

రాములు : ఏమండీ! మీ అబ్బాయి వచ్చేఏడు ఏం చేస్తాడు?

రంగనాథం : ఇచ్చేవాడుంటే, ఉద్యోగం చేస్తాడు.

రాము : తప్పకుండా ఇస్తారు. తెలివితేటలు *గుర్తించే*వాళ్ళు ఉంటారా?

రంగ : ఏం తెలివితేటలులెండి! ఏదో కాస్త చదివాడు; మార్కులు వచ్చాయి. ఇప్పుడు జర్మనీ వెళ్ళి చదవాలని గొడవ పెడుతున్నాడు.

రాము : మంచిదే. తప్పకుండా పంపండి.

రంగ : స్కాలర్‌షిప్పు వచ్చే అవకాశం ఉండాలి.

రాము : సిఫార్సు చేసే వాళ్ళుంటే తప్పకుండా వస్తుంది.

రంగ : సిఫార్సు ఉన్నా, ప్రయాణానికి మనం డబ్బు ఖర్చుపెట్టాలి గదా!

రాము : ప్రయత్నించి చూడండి.

రంగ : అబ్బే! అది అయ్యే పని కాదండి. నాకు మోయలేని బరువు అవుతుంది.

రాము : అయితే ఏం చేస్తారు?

రంగ : "అందనిదానికి అర్రులు చాచటం" ఎందుకు?

రాము : పోనీ, అందేదే చూడండి.

రంగ : ఉద్యోగం వచ్చాకే మామగారు దొరికితే కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసేస్తాను.

రాము : అదీ మంచిదే. కానివ్వండి. "శుభస్య శీఘ్రం" అన్నారు పెద్దలు.

అభ్యాసం

అ] 1. అడిగేవాడికి చెప్పేవాడు లోకువ.

2. కూసేగాడిద వచ్చి మేసేగాడిదను చెడగొట్టింది.

3. గంజి తాగేవాడికి మీసాలు ఎత్తి పట్టుకునేవాడు ఒకడు.

4. నిత్యం చచ్చేవాళ్ళకు ఏడ్చేవాళ్ళెవరు?

5. తిట్టే నోరూ తిరిగే కాలు ఊరుకోవు.

పై వాక్యాలు సామెతలు. వాటి ప్రయోగం నేర్చుకోండి.

ఆ] సహాయం చేసేవాళ్ళు ఎవరు? — 'చేసేవాళ్ళు' భవిష్యదర్థక క్రియాజన్య విశేషణం.

సహాయం చెయ్యనివాళ్ళు ఎవరు? — 'చెయ్యనివాళ్ళు' వ్యతిరేక భవిష్యదర్థక క్రియాజన్య విశేషణం.

"చెయ్యనివాళ్ళు" భవిష్యదర్థకం, భూతార్థకం-రెంటికీ ఒకేరూపం.

ఈ కిందిమాటలకు వ్యతిరేక రూపాలు రాయండి:

చదివిన నోరు; తిన్నకడుపు; విన్నమాట; తెలిసిన విషయం; అయ్యేపని; చెప్పేవాళ్ళు; వచ్చే మనిషి.

ఇ] పై రూపాలను ఉపయోగిస్తూ ఆరు వాక్యాలు రాయండి.

పదో పాఠం



ఆశా : ఏం చేస్తున్నావ్ శేఖర్?

శేఖరం : మొక్కలకు నీళ్లు పోస్తున్నాను.

ఆశా : నువ్వు నీళ్లు పోస్తున్న మొక్క ఏమిటి?

శేఖ : సంపెంగ మొక్క.

ఆశా : దాని పక్కన ఉన్నది?

శేఖ : మల్లె మొక్క, పొదలాగ పెరుగుతున్నది.

ఆశా : ఆ విచ్చుకుంటున్న పూలు ఏమిటి?

శేఖ : తెలుగులో చామంతిపూలు అంటాం.

ఆశా : వాటికి వెనక, అటూ ఇటూ ఊగుతున్న పువ్వులను ఏమంటారు?



శేఖ : అవా ? బంతిపూలు ఆశా !

ఆశా : అతను కోస్తున్న ఆకులు ఏమిటి?

శేఖ : దవనం, మరువం.

ఆశా : అక్కడి మొక్కలు తీసేశారేం ?

శేఖ : పెరక్కుండా ఉన్న మొక్కలు దేనికి ? అవి తీసిపారేస్తే మిగిలినవయినా బాగా పెరుగుతాయి.

ఆశా : "కో, కో" అంటూ కూస్తున్న పక్షిని ఏమంటారు ?

శేఖ : దాన్ని కోకిల అంటాం.

ఆశా : తోటపని అంటే నాకు చాలా ఇష్టం. నేనుకూడా వచ్చి నీ సాయం చెయ్యనా ?

శేఖ : వద్దులే ఆశా ! నీ బట్టలు మాసిపోతాయి.

ఆశా : శేఖర్, నాకో గులాబిపువ్వు ఇయ్యవూ ?

శేఖ : ఓస్ ! ఇంతేనా ! నీకు కావలసినన్ని కోసుకో.



అభ్యాసం

[అ] పూస్తున్న మొక్క, వస్తున్న అమ్మాయి, పారుతున్న నీరు.

పై మాటలలో ఇటాలిక్స్‌లో ఉన్నవి వర్తమానకాల క్రియాజన్య విశేషణాలు. కింద ఇచ్చిన క్రియాధాతువులను నామవాచకాలను కలిపి, వర్తమానకాల క్రియాజన్య విశేషణాలుగా మార్చండి.

ఉదా : (పాడు___పక్షి)-పాడుతున్న పక్షి.

[ఆడు-అబ్బాయి], [మేయు-ఆవు], [చదువు-విద్యార్థి], [పూయు-పూలు], [కాయు-చెట్టు], [పోవు-బండి], [పరిగెత్తు-దొంగలు] [వచ్చు-స్నేహితుడు], [నవ్వు-మొహం].

[ఆ] ఈ కింది వాక్యాలు గమనించండి. వాటిని హిందీలోకి మార్చి తెలుగు రచనలో ఉన్న భేదాన్ని గుర్తించండి :

1. నువ్వు చేస్తున్న పని మంచిది కాదు.

2. నేను రాస్తున్న ఉత్తరం నీకు చూపించేను.
3. నేను చెబుతున్న కథ చాలా పెద్దది.
4. నిన్ను పిలుస్తున్న అమ్మాయి మా చెల్లెలు.
5. ఆవిడ పాడుతున్నది త్యాగరాజ కీర్తన.
6. మనం చూస్తున్న నాట్యం కూచిపూడి నాట్యం.
7. ఆమె వెళ్తున్న ఊరు ఆలమూరు.
8. మేం ఉంటున్న ఇల్లు అదే.

పదకొండో పాఠం

"ఈ అమ్మాయి ఎవరు ?"

"మా మరదలు"

"ఈ అబ్బాయి ఎవరు ?"

"మా బావమరిది"

"ఏ ఊళ్ళో ఉంటున్నారు ?"

"విశాఖపట్నంలో !"

"అలాగా ! ఆయన ఏం పని చేస్తున్నారు ?"

"ఆయనో ప్రొఫెసరుగారు"

"మీ బావమరిదికి ఎన్నేళ్ళు ?"

"పాతికేళ్ళండి."

"ఎన్ని వేలల్లో ఉన్నాడు ?"

"నాకు తెలియదు. మీరే అడగండి !"

"ఏం లేదోయ్ ! మా అమ్మాయికి సంబంధంకోసం చూస్తున్నాలే !"

* * *

"ఏమండీ ! మీ అబ్బాయి ఎన్నో తరగతి చదువుతున్నాడు ?"

"వాడా ? అయిదో తరగతిలో ఉన్నాడు."

"మీకు పిల్లలు ఎంతమంది ?"

"నలుగురండి"

"మీ తమ్ముడుగారికి జీతం ఎంత వస్తుంది ?"

"ఆరు వందలు"

"బాగుంది ఆయన ఎన్నో ఏట ఉద్యోగంలో చేరారు ?"

"ఇరవయ్యేళ్ళలో ఏడే చేరాడండి. అందుకనే ప్రమోషన్లు బాగావచ్చాయి."

"ఇప్పుడు జైతం ఎంత అయింది ?"

"అయిదున్నర."

"ఆయన ఇంటికి ఎప్పుడు వస్తారు ?"

"ఇంకో అరగంటలో వస్తాడు. కనీసం ఆరుంబావుకైనా వస్తాడు."

"ఆయనకి పిల్లలెంతమంది ?"

"అయిదుగురు."

"చాలా సంతోషం ! అద్దెఇంట్లోనే ఉంటారా ? సొంతఇంట్లో ఉంటారా ?"

"అద్దెఇల్లేం ఖర్మ ! సొంతఇల్లే ! ఒకటి కాదు, రెండు ఇళ్ళు కట్టాడు."



"భేష్ ! అలా ఉండాలి !"

*　　　*　　　*

"అబ్బాయ్ ! పంచదార ఎన్నికిలోలు ఇస్తున్నారు ?"

"కార్డుకు రెండున్నర కిలోలండి."

"ఆవరసలో నా సంచీ ఎన్నోది ?

"ఆరోదండి."

"ఈ పంచదార ఎంతది ?"

"అయిదు రూపాయిల ముప్పయ్యేడు పైసలదండి."

"జానెడు పొడుగు పురికొస ఉంటే ఇస్తావా ? సంచీ కడతాను."

"జానెడు కాకపోతే మూరెడు తీసుకోండి అయ్యగారూ !"

*　　　*　　　*

"పంతులుగారూ ! చక్కటి మాట అన్నారు. అదనపు బత్తెం అంకెల్లో కనిపిస్తుందిగాని, అంగట్లోకిపోతే మిగిలేదిసున్న."

"అక్షరాలానిజం ! ఈ మధ్యతరగతివాళ్ళ బతుకులు గొర్రెతోకల్లాటివి ! ఎప్పుడూ బెత్తెడే !"

అభ్యాసం

ఈ కింది సంఖ్యాపదాలు తెలుసుకోండి.

సంఖ్య	విశేషణాలు	
ఒకటి	ఒక	ఒకటో, మొదటి
రెండు	ఇద్దరు	రెండో
మూడు	ముగ్గురు	మూడో
నాలుగు	నలుగురు	నాలుగో
పది	పదిమంది	పదో
ఇరవై	+ మంది	ఇరవయ్యో
ముప్పై	+ మంది	ముప్పయ్యో
నలభై	+ మంది	నలభయ్యో

ఏభై	+ మంది	ఏభయ్యో
అరవై	+ మంది	అరవయ్యో
డెబ్బై	+ మంది	డెబ్బయ్యో
ఎనభై	+ మంది	ఎనభయ్యో
తొంభై	+ మంది	తొంభయ్యో
వంద / నూరు	+ మంది	నూరో
వెయ్యి	+ మంది	వెయ్యో

నూటపదహార్లు - 116

వెయ్యినూటపదహార్లు - 1116

పావు, పాతిక – నాలుగోవంతు

అర, అర్ధ – సగం

ముప్పావు, ముప్పాతిక - $\frac{3}{4}$

ఒకటి	+	పావు	- ఒకటింబావు
రెండు	+	అర	- రెండున్నర
మూడు	+	పావు	- మూడుంబావు
నాలుగు	+	ముప్పావు	- నాలుగుమ్ముప్పావు
అయిదు	+	పాతిక	- అయిదుంబాతిక
పది	+	అర	- పదిన్నర
పదకొండు	+	ముప్పాతిక	- పదకొండుమ్ముప్పాతిక
పన్నెండు	+	పావు	- పన్నెండుంబావు

జత, జోడా - జంట; రెండువస్తువులు

చెయ్యి, హస్తం - అయిదు వస్తువులు

పన్నెండో పాఠం

సీతమ్మ : ఏమండీ ! కమలా, పిల్లలూ వచ్చారు.

రాజారావు : ఎప్పుడు ?

సీతమ్మ : పొద్దున బెజవాడ బస్సులో వచ్చారు.

రాజారావు : అలాగా ! వాళ్ళు వచ్చింది తెలియనేలేదు.

సీత : అదుగో మీ చెల్లెలు !

రాజా : ఏం కమలా ! అందరూ కులాసాగా ఉన్నారా ?

కమల : ఉన్నామన్నయ్యా !

రాజా : అలా చిక్కిపోయావేమిటమ్మా !

కమ : ఏముందన్నయ్యా !

రాజా : మీరు వచ్చేది నాకు తెలియదు. తెలిస్తే బస్స్టాండుకు వచ్చేవాణ్ణి.

కమ : ఈ బస్సుకు వస్తామని నాకూ తెలియదు. తెలిస్తే ఉత్తరం రాయించేదాన్ని.

రాజా : బావ మామూలుగా రానేవాడు. ఈసారి రాకాడు కాదు.

సీత : ఏవో తొందర పనుల్లో ఉండి ఉంటారు.

కమ : నిన్నటిదాకా బయలుదేరేది లేనిది నిర్ణయం కాలేదు.

సీత : ఆయన్ని కూడా రమ్మనక పోయావా ?

కమ : ఆయన కూడా రావాలనే అనుకున్నారు. కాని వాళ్ళ

పై ఆఫీసరు ఊళ్ళో ఉండేదీ కాంపుకు వెళ్ళేదీ తేలక సందిగ్ధంలో పడ్డారు. నేను "ఒక్కతెనూ వెళ్ళనా, మాననా ?" అని అడిగాను. "ప్రయాణం పెట్టుకొన్నప్పుడు మళ్ళీ మానటం ఎందుకు? నువ్వూ పిల్లలూ వెళ్ళిరండి !" అని అన్నారు.

సీత : పోన్లే ! ఇన్నాళ్ళకి వచ్చావు. ఆయన పండుగ రోజుకు వచ్చినా పరవాలేదు.

కమ : అందుకనే, వీలునుబట్టి ప్రయత్నించమన్నాను.

రాజా : నిన్ననే అతన్నికూడా రమ్మని ఉత్తరం రాశాను.

కమ : అవును. నేను వస్తున్నది నీకు తెలియదుకదా !

రాజా : సరేగాని, సీతా ! వంట అయిందా, లేదా ?

సిత : లేదండీ ! ఇప్పుడే మడిగట్టుకున్నాను.



రాజా : పిల్లలు ఆకలితో ఉంటారు. తొందరగా కానియ్యి.

సీత : అరగంటలో వడ్డించనూ !

రాజా : సరేగాని, ఏంకూర వండుతున్నావు ?

సీత : అదే అడుగుదామనుకొంటున్నాను. బంగాళదుంపలువండేదా ?

రాజా : సరే, ఏదో ఒకటి. పిల్లలకు ఏది ఇష్టమో అది ! నేను బయటికి వెళ్తున్నాను. ఫ్లాస్కులో కాఫీ ఉంటే చూడు.

సీతా : ఫ్లాస్కులో మట్టుకులేదు. ఇప్పుడు కావేనా, మానేనా ?

రాజా : పోనీ ఒద్దులే ! అరగంటలో వచ్చేస్తాను.

సీత : ఇంతకూ, బంగాళాదుంపలకూర వండేదా ?

రాజా : పిల్లల్ని అడిగి వండమన్నా(ను)గా ! మళ్ళీ అడిగేదేమిటి ?

సీత : అయితే మీ పని చూసుకొని రండి. అప్పటికి వంట అయిపోతుంది.

రాజా : సరే. ముందు కాసిని మంచినీళ్ళు ఇయ్యి.

క్షమ : నేనిస్తానన్నయ్యా ! వదిన మడిబట్ట కట్టుకొంది. ఈ చెంబు తీసుకోనా వదినా ?

సీత : అది ఎంగిలిచెంబు. వెండిగ్లాసు అంటుది ! పనిమనిషి ఇంకా కడగలేదు !

కమ : నేను కడిగి తెస్తాలే !

అభ్యాసం

[అ] ఈ కింది వాక్యాల్లో ప్రయోగాలు తెలుసుకోండి :

1. నువ్వు ఉత్తరం రాసింది నాకు తెలియదు.
2. నువ్వు అడిగింది మంచిదయింది.
3. ఆవిడ వండేది ఎప్పుడు ? నేను తినేది ఎప్పుడు ?
4. ఊళ్ళోకి కొత్త సినిమా వచ్చినట్టు తెలిసింది.
5. శాస్త్రిగారు పోయినట్టు రేడియోలో చెప్పారు.
6. మీరు తెలుగు నేర్చుకోవటం మంచిది.

7. నేను ఇంట్లో ఉండకపోవటం మంచిది కాదు.
8. నీకు కాయితం ఇచ్చేదా ? కలం ఇచ్చేదా ?
9. నేను 'టీ' చెయ్యనా ? కాఫీ చెయ్యనా ?
10. 'నేను కారు కొనసనా స్కూటర్ కొనసనా' అని ఆలోచిస్తున్నాను.

[ఆ] ఈ కింద చూపించిన విధంగా వాక్యాలు మార్చి రాయండి :

ఉదా : చెప్పినపని చెయ్యటం మంచిది.
చెప్పినపని చెయ్యకపోవటం మంచిదికాదు.

1. పొద్దున్నే లేవటం ఆరోగ్యానికి మంచిది.
2. పొరుగువాళ్ళకి సాయపడటం మంచి గుణం.
3. సమయానికి పనిచెయ్యటం లాభదాయకం.
4. పిలిచినప్పుడు పలకడం మంచిది.
5. అబద్ధం చెప్పడం తప్పు.

[ఇ] "మీరు చెప్పేది ఒకటి, చేసేది ఒకటి"
'చెప్పేది' అంటే 'చెప్పేక్రియ', 'చెప్పటం' అని కూడా అంటారు. 'చెప్పేది' 'చెప్పటం', 'చెయ్యటం' అనే భావవాచకాలకు 'చెప్పేది', 'చేసేది' రూపాంతరాలు.

ఈ కిందివి రెండు రూపాల్లో ఉన్న వాక్యాలు.

1. ప్రాణం పోవటం, వాన రావటం ఎవరికి తెలుసు?
ప్రాణం పొయ్యేది, వాన వచ్చేది ఎవరికి తెలుసు ?
2. నీవు రావటం పోవటం చీకట్లోనే.
నీవు వచ్చేది పోయేది చీకట్లోనే.
3. ఆమె వండటం ఎప్పుడు ? మేము తినటం ఎప్పుడు :
ఆమె వండేది ఎప్పుడు ? మేం తినేది ఎప్పుడు ?
4. అబద్ధాలు చెప్పటం, చెడ్డపన్లు చేయటం అతనికి అలవాటే,
అబద్ధాలు చెప్పేది, చెడ్డపన్లు చేసేది అతనికి అలవాటే.

పదమూడో పాఠం

రాజేశ్వరమ్మ : రావమ్మా అరవిందా ! అందరూ కులాసాగా ఉన్నారా ?

అరవింద : కులాసాగానే ఉన్నామత్తా ! మీరు బాగా ఉన్నారా ?

రాజే : ఏదో ఇలా ఉన్నాం. మీ నాయనమ్మగారు ఆరోగ్యంగా ఉన్నారా ?

అర : ఆవిడకేం ? హాయిగా ఉంది. రేపు మా ఇంట్లో వరలక్ష్మి వ్రతం. అమ్మ నిన్ను భోజనానికీ తాంబూలానికీ పిలవమన్నది.

రాజే : అలాగే వస్తాను. ఊళ్ళో అందర్నీ పిలిచావా ?

అర : ఇంకా పిలవలేదు.

రాజే : నాన్న ఊళ్ళో ఉన్నాడా ?

అర : లేదు. నిన్న అర్జంటుగా ఊరికి వెళ్లారు.

రాజే : ఏం ? సీత పెళ్ళిసంబంధం చూట్టానికా ?

అర : పో అత్తా !

రాజే : మీ తమ్ముడు ఎలా నడుస్తున్నాడు?

అర : మామూలుగా నడవటం కాదు, గబగబా నడిచేస్తున్నాడు.

రాజే : సరస్వతి బాగా చదువుకుంటున్నదా ?

అర : చదువూలేదు, సంధ్యాలేదు. సోమరిపోతులా ఎప్పుడూ నిద్రపోతూ ఉంటుంది.

రాజే : అయ్యో ! తెలివిగానే కనిపిస్తుందే !

అర : చురుకు అసలే లేదు.

రాజే : అలా ఉంటుందా? పైకి బుద్ధిమంతురాలిలా ఉంటుంది.

అర : ఇంక వస్తానత్తా! తొందరగా వెళ్లాలి ఇంకా చాలామందిని పిలవాలి. నువ్వు రేపు పెందరాళే వస్తావా మరి?

రాజే : మధ్యాహ్నం పేరంటానికి వస్తాలేవే.

అర : అబ్బే, భోజనానికి కూడా రావాలి

రాజే : సరే, చూస్తాలే.

అర : చూట్టంకాదు, రావాలి! ఇంక వెళ్ళొస్తాను.

రాజే : మంచిదమ్మా, జాగ్రత్తగా వెళ్ళిరా! ఇదుగో చూడు, మా గులాబీచెట్టు బాగా పూసింది. నాలుగు పూలు కోసుకుపోవే అమ్మాయీ!



అభ్యాసం

[అ] సరోజ తెలివిగా మాట్లాడింది.

నలుగురిలో గట్టిగా అరవకు.

అతనితో ఈమాట రహస్యంగా చెప్పు.

పై వాక్యాల్లో ఇటాలిక్స్‌లో ఉన్నమాటలు క్రియావిశేషణాలు.

ఈ కింది క్రియావిశేషణాలను మీ సొంతవాక్యాలలో ఉపయోగించండి.

అద్భుతంగా, తేలికగా, చిన్నగా, నెమ్మదిగా, తియ్యగా, చేదుగా, బిగ్గరగా, పెద్దగా, పొడుగ్గా, లావుగా.

[అ] ఈ కింది వాక్యాలలో క్రియావిశేషణాలు తెలుసుకోండి :

అతను వెర్రివాడిలాగా చూస్తాడు.

పిల్లవాడు గబగబా నడుస్తున్నాడు.

నీళ్ళు సలసలా కాగుతున్నాయి.

ఆ పిల్ల బొమ్మలా కూర్చున్నది.

చక్రం గిరగిరా తిరుగుతున్నది.

ఆమె వలవలా ఏడ్చింది.

[ఇ] (బిగ్గరగా, మధురంగా, అందంగా, బరబరా, కారంగా, బొమ్మలా) వీటిలో సరిఅయిన పదాన్ని ఏరుకొని దాంతో కింది వాక్యాలను పూర్తి చేయండి :

1. ఆ బొమ్మ ... ... కనిపిస్తున్నది.
2. పిచ్చికుక్కను ... ... ఈడ్చుకుపోయారు.
3. సులోచన ... ... పాడుతున్నది.
4. ఆ అబ్బాయి బల్లమీద ... కూర్చున్నాడు.
5. ఆవకాయ పచ్చడి ... ఉన్నది.
6. నలుగురిలో ... అరవవద్దు.

పధ్నాలుగో పాఠం



మేనేజరు : ఏమయ్యా, గురునాథం ! పార్టీలకు ఇన్‌కమ్‌టాక్సు నోటీసులు పంపించేశావా?

గుమాస్తా : లేదండి.

మేనేజర్ : ఏం? ఎందుకు పంపలేదు? నాకు ఇస్తే నేనైనా పంపించేవాణ్ణి.

గుమాస్తా : నోటీసులు తయారవడం ఆలస్యం అయింది.

మేనేజరు : ఆలస్యం ఎందుకైంది?

మాగుస్తా : నేను ఒక్కణ్ణే రాయాలిగదండీ !

మేనే : ఎందుకు? నలుగురు గుమాస్తాలకు ఇస్తే గబగబా రాసేసేవాళ్ళు!

గుమా : అవునండి. రిల్లీకి ఇచ్చినా టైపు చేసేది.

మేనే : ఇవి ఆలస్యమయినట్టు తెలిస్తే ఆఫీసరుగారు కోప్పడేవారు! నా ఉద్యోగమూ పోయేది, నీ ఉద్యోగమూ పోయేది.

గుమా : మన ఉద్యోగాలు అలా ఊడిపోయేవి కావు సార్!

మేనే : ఎందుకు పోవు? అఫీసరుకు కోపం వస్తే బర్తరఫ్ చేసి పారేస్తాడు

గుమా : ఆ పని అంత సులువు కాదులెండి. అయినా, నోటీసులు ఇవాళ పంపుతాను.

మేనే : నిన్ననే ఎందుకు పంపలేదు? గట్టిగా తలచుకొంటే నువ్వు ఒక్కపూటలో పూర్తి చేసేవాడివి.

గుమా : దుకాణాలు తెరిచి ఉంటే నోటీసులు నిన్ననే పంపేవాళ్ళం.

మేనే : సరే. రేపే తప్పకుండా పంపు. ఆలస్యం చెయ్యబోకు.

గుమా : సరేనండి.

* * *

భర్త : పరిమళా! రామ్మూర్తి వచ్చాడా?

భార్య : లేదండీ! వస్తానన్నారా?

భర్త : పొద్దునే వస్తానన్నాడే!

భార్య : ఇంతవరకూ రాలేదు మరి!

భర్త : రానని చెబితే నేనే వెళ్దును. ముఖ్యమయిన పని ఉంది.

భార్య : అవును, ముందు చెబితే మీరే వెళ్దురు. లేదా ఆఫీసుదగ్గర కలిస్తే ఇద్దరూ వెళ్ళేవాళ్లు.

భర్త : ఇంట్లో కాఫీ ఉందా?

భార్య : లేదు. టీపొడే ఉంది. కాఫీపొడి ఉంటే పొద్దున కూడా కాఫీయే తాగుదుము.

భర్త : పెద్దవాడితో చెబితే కొని తెచ్చేవాడుగదా!

భార్య : డబ్బు చేతిలో ఉంటే వాడయినా తెచ్చేవాడు, నేనయినా తెద్దును.

భర్త : డబ్బు అవసరమయితే నువ్వే అడుగుతావని ఊరుకొన్నాను.

భార్య : డబ్బు మీదగ్గర కూడా లేదని తెలిసి నేను ఎలా అడుగుతాను. అసలు ఇవాళ ఆదివారం కాకపోతే దుకాణాలయినా ఉండును.

భర్త ! సరే! ఆ టీనీళ్ళే ఇన్ని తెచ్చి పెట్టు.

అభ్యాసం

[అ] నా చేతికిస్తే నేనే పంపేవాణ్ణి / పంపుదును.
పనిచేసి ఉండేవాడివి / ఉందువు.
పొద్దున గూడా కాఫీ ఇచ్చేవాణ్ణి / ఇద్దును.
దుకాణాలైనా ఉండేవి / ఉండును.

పై వాక్యాలలోని క్రియలు సంభావ్య భూతార్థాన్ని తెలియజేస్తాయి. ఇటు వంటి క్రియారూపాలతో కింద ఇచ్చిన వాక్యాలు పూర్తి చెయ్యండి :

చేతిలో డబ్బు ఉంటే నేను ద్రాక్షపండ్లు ... (కొను)
నువ్వు పిలిచి ఉంటే నాటకానికి నేను తప్పకుండా ... (వచ్చు)
గట్టిగా కొడితే ఆ కుర్ర పిల్ల ... (చెప్పు)
చదివితే దీని అర్థం నీకు ... (తెలియు)
నువ్వు పట్టుకోకపోతే పిల్లవాడు కింద ... (పడు)
మీరు చెబితే తప్పకుండా ... (తెలియు)
పుస్తకం మీ దగ్గర ఉంటే నాకు ... (తెచ్చు)
ఆమెకు ఆ పాట వస్తే ... (పాడు)

పదిహేనో పాఠం



మనమడు : తాతయ్యా ! ఆడుకోటానికి వెళ్ళనా ?

తాతయ్య : వెళ్ళు బాబూ ! జాగర్తగా ఆడుకో.

మన : సరే తాతయ్యా !

తాత : ఒరేయ్ ! చెట్లూగట్రా ఎక్కకు. కింద పడేవు.

మన : పడను తాతయ్యా ! జాగర్తగానే ఎక్కుతాను.

తాత : ఆఁ ! నీ మొహం. వేలెడు లేవు. ఎలా ఎక్కుతావు ?

మన : నీకు తెలియదు తాతయ్యా ! చరచరా ఎక్కేస్తాను.

తాత : ఇప్పుడేం చూపించ(వ)ద్దులే. చక్కగా నీడలో ఆడుకోండి.

మన : సరే. ఒక్క పదిపైసలు ఉంటే ఇయ్యి తాతయ్యా !

తాత : ఏం చేస్తావురా ?

మన : తినటానికి ఏదైనా కొనుక్కొంటాను.

తాత : నూనెసరుకు కొనేవు సుమా ! జబ్బుచేస్తుంది.

మన : అలాంటివి కొనను తాతయ్యా ! చాకిలెట్లు కొనుక్కు తింటాను.

తాత : సరే. పైసలు జాగర్త ! దార్లో పారేసేవు.

మన : పారెయ్యను. నీకెప్పుడూ భయమే తాతయ్యా !

తాత : అవునురా మరి ! నువ్వింకా చిన్నవాడివి.

మన : ఏం కాదు. చెల్లెలికంటే పెద్దవాణ్ణే. ముందు నా పది పైసలు నాకు ఇచ్చెయ్యి.

తాత : ఆరి గడుగ్గాయీ ! ఇంద.

మన : భలే భలే ! మా తాతయ్య ఎంతో మంచి తాతయ్య.

* * *

శేషమ్మ : అబ్బబ్బా ! ఈ పనిమనిషి ఎంతసేపటికి వచ్చి చావదు. పొద్దెక్కిపోతున్నది వంటగిన్నెలన్నీ అలాగే పడి ఉన్నాయి. దీని *కడుపుకాల* ! రోజూ ఇలా చంపుకు తింటుంది.

మనమరాలు : పనిమనిషి రాలేదా, అమ్మమ్మా ?

శేషమ్మ : లేదే తల్లీ ! అందుకే పొద్దుటినించి కాళ్లూ చేతులూ విర గ్గొట్టుకున్నా పని అవటంలేదు. దీని *కొంపగూల* ! దీనింట్లో *దొంగలుపడ* ! దీనికేం పొయ్యేకాలం వచ్చిందో !

శేషయ్య : ఊరికే ఎందుకలా నోరు పాడుచేసుకుంటావ్ ? దానికేం ఇబ్బంది వచ్చిందో !

శేషమ్మ : దానికేం ఇబ్బంది ? రోగం.

శేషయ్య : ఏదో ఒకటి. అది మాత్రం మనిషి కాదా ?

[illegible] : దాని శ్రాద్ధం!

[illegible] : ఎందుకే నోరు పడేసుకోకు. ఓపిక ఉంటే చేసుకో. లేక పోతే మానుకో. అంతేగాని శాపనార్థాలు పెట్టకు

[illegible] : నేను చచ్చిపోను! నేను రాలిపోను! ఒకళ్ళకి శాపనార్థాలు కూడా పెట్టాలా! చచ్చినట్టు పడిఉంటున్నాను

[illegible] : ఇంక చాల్లే, నీ పంతకం! నోరు మూసుకు పని చేసుకో.

[illegible] : నా ఏడుపేదో నేను ఏడుస్తాను మీరింక దయచెయ్యండి.

[illegible] : ఛీ ఛీ! ఇన్నేళ్ళొచ్చినా బుద్ధి రాలేదు

[illegible] : కాటికి కాళ్ళు చాచుక్కూచున్నాక, ఇంత బుద్ధి రావటమేమిటి.

[illegible]: అమ్మమ్మా! నేను వెళ్ళి పనిమనిషిని పిల్చుకురానా?

[illegible] : నీ అమ్మ కడుపు చల్లగా! నీ అత్త కడుపు చల్లగా! ఎంత



మాట అన్నావే? నా బంగారు తల్లీ! నూరేళ్లు బతకవే! నువ్వు వెళ్లొద్దులే అమ్మా! ఆడుకో.

మనమ : సరే అమ్మమ్మా! నా బొమ్మ ఎంత బాగుందో చూడు.

శేషమ్మ : అవునమ్మా! చాలా బాగుంది. వెళ్ళి ఆడుకో!

అభ్యాసం

[అ] కింద ఇచ్చిన జాతీయాలు నేర్చుకోండి :

1. పొయ్యేకాలం రావటం.
2. నోరు పాడుచేసుకోటం.
3. చచ్చినట్టు పడి ఉండటం.
4. కాటికి కాళ్ళు చాచుకు కూచోటం.
5. నూరేళ్ళు (లేక, వెయ్యేళ్ళు) బతకటం
6. నోరు పడేసుకోటం.
7. కాళ్ళూ చేతులూ విరగ్గొట్టుకోటం.
8. శాపనార్థాలు పెట్టటం.

[ఆ] ఈ కింది వాక్యాలలో సంబోధనార్థకాలు, ఆశ్చర్యార్థకాలు కంఠస్థం చెయ్యండి.

1. అరేయ్! అల్లరి చెయ్యకు.
2. ఏమండీ! ఓసారి ఇలా రండి.
3. ఒసేయ్! బియ్యం తినకు; జబ్బు చేస్తుంది.
4. పాపం! ఆయన పోయాడు.
5. అయ్యో! ఎంతపని జరిగింది!

6. అబ్బా ! కాళ్ళు కాలుతున్నాయి

7. అబ్బబ్బ ! చెప్పినమాట వినవురా !

8. అమ్మయ్యో ! ఆయన చూస్తే నరికేస్తాడు.

9. అమ్మమ్మ ! ఎంత మాటన్నారు !

10. అమ్మయ్య ! ప్రాణం కుదుటపడింది.

11. అయ్యయ్యో ! పాలు ఒలికిపోయాయి.

12. అమ్మో ! ఆయాసంగా ఉంది.

13. అరెరే ! బండి దాటిపోయింది.

14. ఉష్ ! గట్టిగా మాట్లాడకండి.

15. ఊఁ ! తొందరగా వెళ్ళు.

16. ఆహా ! ఏం బాగా చెప్పావు !

17. ఓహో ! అదా సంగతి ?

18. మంచిది ! వెళ్ళొస్తాను.

19. మంచిదండి ? ఉంటాను.

20. ఛీ ఛీ ! బూతులు మాట్లాడకు.

21. బలేబలే ! రూపాయి దొరికింది

22. ఉఁహూఁ ! నీతో అలా అన్నాడా ?

23. అఁహఁ ! నేను వాణ్ణి రమ్మనలేదు.

పదహారో పాఠం

"మనం ఏ సినిమా చూద్దాం?"

"తెలుగుదో ఇంగ్లీషుదో చూద్దాం.

"వాళ్ళు మాట్లాడుతున్నది ఏ భాష?"

"తమిళమో, మళయాళమో! నాకు తెలియదు."

"కృష్ణమూర్తిగారు అమెరికానుంచి ఎప్పుడొస్తారు?"

"ఈ ఏడో వచ్చే ఏడో వస్తారు."

"నువ్వు రవీంద్రభారతిలో పాట పాడావా, ఫిడేలు వాయించావా?"

"పాట పాడనూ లేదు, ఫిడేలు వాయించనూ లేదు."

"ఆవిడ వంట చేసిందా, హోటలునుంచి భోజనం తెప్పించిందా?"

"ఆవిడ వంట చెయ్యాలేదు, హోటలునుంచి తెప్పించాలేదు;
ఎవరింటికో భోజనానికి వెళ్ళింది."

"ఆయన రొక్కం ఇచ్చారా? చెక్కు ఇచ్చారా?"

"రొక్కమూ లేదు, చెక్కూ లేదు; రేపుచూస్తానని మాట
ఇచ్చారు."

"బాంకుకు వెళ్ళి డబ్బు ఎవరు తెస్తారు?"

"నువ్వయినా నేనయినా వెళ్ళి తేవాలి!"

"ప్రస్తుతం, నీకు డబ్బెంత కావాలి ?

"పదో పరకో ఉంటే చూడు."

"అంత ఉంటుందా ఉండదా అని ఆలోచిస్తున్నాను"

"బజారుకు ఎవరు వెళ్తారు ?"

"నేనయినా వెళ్ళాలి, నువ్వయినా వెళ్ళాలి."

"తెలుగయినా, తమిళమయినా నేర్చుకోడం అవసరం."

"కాఫీఅయినా టీఅయినా తాగుదాం."

"వాడు రానూ లేదు, నేను పోనూలేదు."

"అతను ఉత్తరమూ రాయలేదు, టెలిగ్రామూ ఇవ్వలేదు"

"నేను చెప్పాలేదు, నువ్వు వినాలేదు."

"మీరు వాణ్ణి తిట్టనూ తిట్టరు, కొట్టనూ కొట్టరు."

"ఈ దెబ్బతో చావో బతుకో తేలాలి."

"తప్పో ఒప్పో తోచింది రాశాను."

అభ్యాసం

[అ] ఈ కింది జంట వాక్యాలను కలిపి ఒక్కొక్క వాక్యంలో పైమాదిరిగా చెప్పండి.

1. రమణమూర్తి రవీంద్రభారతికి వెళ్ళాడు.
   రమణమూర్తి రేడియోస్టేషనుకు వెళ్ళాడు. ... ...
2. నేను అమ్మకు ఉత్తరం రాయాలి
   నువ్వు అమ్మకు ఉత్తరం రాయాలి ... ...
3. పాలవాడు రాలేదు.
   పాలు పొయ్యలేదు. ... ...
4. శ్యామలతో నేను మాట్లాడను
   శ్యామలతో నువ్వు మాట్లాడకు ... ...

పదిహేడో పాఠం



ప్రయాణికుడు : మాస్టరుగారూ! 'గోదావరి స్టేషను'కు ఒక టిక్కెట్టు ఇస్తారా ?

స్టేషనుమాస్టరు : అటు వెళ్ళే బండికి ఇప్పుడు ఇయ్యమండీ.

ప్రయా : అలాగా ! ఆ బండికి ఇంకా వేళ కాలేదాండీ ?

స్టేమా : ఆ బండి ఈవేళ ఆలస్యంగా వస్తుంది.

ప్రయా : ఎన్ని గంటలకు వస్తుందండీ ?

స్టేమా : పన్నెండు గంటలకు రావచ్చు.

ప్రయా : దానికి ముందు మరో బండి లేదాండీ ?

స్టే.మా : అరగంటలో పాసెంజరు బండి దొరకవచ్చు.

ప్రయా : ఈలో(పు)గా ఊళ్ళోకి వెళ్ళి రావచ్చనుకుంటా.

స్టే.మా : దానికి నేనేం చెప్పగలనండీ? ఈలోగా బండివస్తే రావచ్చు; వచ్చి వెళ్ళిపోవచ్చు.

ప్రయా : అయితే, మీకూ అనుమానమే అన్నమాట!

స్టే.మా : కాకపోతే, నా చేతుల్లో ఏముంది చెప్పండి?

ప్రయా : అవున్లెండి! రాకపోకలు దైవాధీనాలు.

స్టే.మా : బొత్తిగా అలా అనకండి. ఎక్కడో ఆలస్యమయితే అంతటా ఆలస్యమవుతుంది వీలుంటే డ్రయివరు, అయిన ఆలస్యం కూడ దీసుకొంటాడు.

ప్రయా : ఇంతకూ, ఊళ్ళో పనిచూసుకోవచ్చంటారా? లేదా?

స్టే.మా : మీ పని తొందరగా అయిపోతుందా?

ప్రయా : పదినిమిషాల్లో అయిపోవచ్చు.

స్టే.మా : అయితే వెళ్ళిరండి.

ప్రయా : మంచిదండి.

అభ్యాసం

[అ] బండి వస్తూఉండవచ్చు.

ఈ ఏడాది మీకు బహుమతి రావచ్చు.

ఈపాటికి ఆయన ఇంటికి చేరి ఉండవచ్చు.

పై వాక్యాలలోని క్రియలు సంశయాన్ని తెలియజేస్తాయి. భూత భవిష్యత్ వర్తమానకాలాల్లో వచ్చే రూపాలు తెలుసుకోండి.

పోతూఉండవచ్చు (వర్తమానం).

పోవచ్చు (భవిష్యత్తు).

పోయి ఉండవచ్చు (భూతకాలం)

ఈకింది క్రియలకు మూడు కాలాల్లోనూ సందేహార్థక రూపాలు రాయండి :

తిను, రాయు, చదువు, వచ్చు.

[ఆ] ఈకింద మొదటి వరసలో ఇచ్చిన రూపాలనుబట్టి రెండో వరస నింపండి.

ఉదా : ఇచ్చిన పుస్తకం తిరిగి వస్తుంది. ఇచ్చిన పుస్తకం తిరిగి రావచ్చు.

1. నేను ఇవాళ ఉత్తరం రాస్తాను. ... ...
2. పిల్లి పాలు తాగుతున్నది. ... ...
3. అబ్బాయి కుక్కను కొట్టాడు. ... ...
4. ఇప్పుడు వాన వస్తుంది. ... ...

పద్దెనిమిదో పాఠం



"ఏమండీ ! లోపలికిరావచ్చా ?"

"మీరా ! రండి రండి."

"రెడ్డిగారున్నారా !"

"గడ్డంచేసుకొంటున్నారు. కూర్చోండి."

"కుక్కను గుమ్మంలో కట్టేశారు. ఎవరూ లోపలకు రాగూడదా!"

"అబ్బే ! అదేం కాదండి. మా నౌకరు అలవాటుచొప్పున అక్కడ కట్టేశాడు, అంతే. ఇంట్లోవాళ్ళు బయటికి వెళ్ళగూడదనీ కాదు,

బయటివాళ్ళు లోపలికి రాగూడదనే కాదు. ఎవరయినా సరే స్వేచ్ఛగా రావచ్చు, వెళ్ళవచ్చు."

"గుమ్మంలో అడ్డంగా కుక్కనుకట్టేస్తే ఎలా రాగలం, చెప్పండి"

"మా కుక్క కరవదండి."

"మొరిగే కుక్క కరవదంటారా! కనీసం మీదపడి బట్టలు చింప(వ)చ్చు"

"మా 'టైగరు' సంగతి మీకు తెలియదండీ. చాలా మంచి కుక్క అలాటిది దగ్గరకు వచ్చినా కొట్టగూడదు. దాన్ని చూసినా భయపడగూడదు."

"కాలు కరిచినా చెయ్యి ఎత్తగూడదు. పాపం, ముద్దుపెట్టుకోవాలి! అంతేనా మీరనేది?"

"వాటిని మచ్చికచేసుకోవాలిగాని, బెదిరించగూడదు. ఒక్కసారి మచ్చిక అయిందంటే, ఇక దాన్ని కొట్టవచ్చు, భయపెట్టవచ్చు. మీకు లొంగి ఉంటుంది నిజానికి, కుక్కకు ఉన్న విశ్వాసం మనిషికి ఉండదు."

"ఏమో బాబూ! నాకు కుక్కలంటే చచ్చేంత భయం."

"ఒక చిన్న కుక్కపిల్లను పెంచుకోండి; భయం పోతుంది."

"చాల్లెండి! దాన్ని సంరక్షించడానికి ఓ నౌకర్ని కూడా పెట్టుకోమన్నారు గాదు!"

అభ్యాసం

[అ] 'వచ్చు' అని ఉన్న వాక్యాల్ని 'కూడదు' తోను, 'కూడదు' అని ఉన్న వాక్యాన్ని 'వచ్చు' తోను మార్చి రాయండి:

1. చెప్పుడు మాటలు వినగూడదు.
2. మీరు లోపలికి రావచ్చు.
3 రేడియో గట్టిగా పెట్టగూడదు.
4. అతనింక వెళ్ళవచ్చు.
5. ఈ పళ్ళెంలో పోసిన అటుకులు తినవచ్చు.
6. పెద్దవాళ్ళు కోప్పడినా ఎదిరించగూడదు.
7. నువ్వు అక్కడికి వెళ్ళాగూడదు, అతను ఇక్కడికి రానూ గూడదు.
8. ఆడపిల్లలు అందరితోనూ నవ్వుతూ మాట్లాడగూడదు.
9. రేపు మీరొచ్చి డబ్బు తీసుకువెళ్ళచ్చు.
10. మంచివాళ్ళను తిట్టనూగూడదు, కొట్టనూగూడదు.

[ఆ] పై వాక్యాలమాదిరివి సొంతంగా అయిదు వాక్యాలు చెప్పండి.

పంధొమ్మిదో పాఠం



"అమ్మా! నేను ఎగ్జిబిషనుకు వెళ్తున్నాను."

"ఒక్కడివీ ఎలా వెళ్ళగలవురా?"

"ఫరవాలేదమ్మా! ఒక్కణ్ణే వెళ్ళగలను."

"చిన్నపిల్లలు ఒంటరిగా వెళ్ళలేరు.

"నేను చిన్నవాణ్ణి కాదమ్మా! చూడు, ఎంత పెద్దవాణ్ణో!"

"ఏడిశావులే! నాన్నగారు వచ్చాక వెళ్దువుగాని."

"మా స్నేహితుడు, వెంకట్రావు, ఒక్కడూ వెళ్ళగలడమ్మా !"

"వాడు నీకంటే నాలుగేళ్ళు పెద్దరా ! బజారుకు వెళ్ళి అగ్గిపెట్టి కొని తేలేవు గాని ఒక్కడవూ ఎగ్జిబిషనుకు వెళ్ళగలవా ?"

"అందరూ వెళ్ళటం లేదామరి ?"

"పెద్దవాళ్ళయితే అన్నిచోట్లకూ ఒంటరిగా వెళ్ళగలరు. నువ్వెలా వెళ్ళగలవు చెప్పు."

"ఇవాళ ఒక్కరోజూ వెళ్ళనియ్యమ్మా. రంగులరాట్నం ఎక్కాలి"

"అయ్యబాబోయ్ ! నువ్వు ఒక్కడివీ వెళ్ళి రంగులరాట్నం ఎక్కడమే ! నువ్వు వెళ్ళనూ వద్దు, రంగులరాట్నం మీద తిరగనూ వద్దు."

"నువ్వెప్పుడూ ఇంతేనమ్మా ! నేను పెద్దవాణ్ణనని నీకు తెలియదు; చెప్పినా వినవు నేను ఒక్కణ్ణే ఎన్నో పన్లు చెయ్యగలను."

"ఊరుకోరా ; నాన్నగారు ఆఫీసునుంచి వచ్చిన తరవాత అందరం కలిసి వెళ్దాంలే సరేనా ?

అభ్యాసం

[అ] "ఇందిర వీణ వాయించగలదు.

"రంగడు కారు నడపగలడు."

పై వాక్యాల్లోని క్రియలు సామర్థ్యాన్ని తెలియజేస్తాయి. ఇవి సామర్థ్యార్థకాలు.

"నీ మాటలు మేము వినలేము."

"మీరు ఈ మాట నలుగురిలో చెప్పలేరు.

ఈ వాక్యాల్లోని క్రియలు వ్యతిరేక సామర్థ్యార్థకాలు.

కింది కోష్ఠకాల్లో ఇచ్చిన ధాతువులను ఉపయోగించి, వాటి సామర్థ్యార్థక రూపాలతో ఈ వాక్యాలను పూర్తిజేయండి.

నేను తమిళం ... (మాట్లాడు-సామర్థ్యార్థకం)

అరవిందుడు మంచి బొమ్మలు ... (గీయు ,,)

మా చెల్లెలు నాట్యం ... (చేయు ,,)

నేను నీకు పది రూపాయలు ... (ఇచ్చు ,,)

నీవు ఈనెలలో రేడియో ... (కొన ,,)

మేము నీకోసం పంచదార ... (తెప్పించు ,,)

[ఆ] పై సామర్థ్యార్థక వాక్యాలను, వ్యతిరేక సామర్థ్యార్థక క్రియలను ఉపయోగిస్తూ మార్చి రాయండి.

[ఇ] ఈ కింది ప్రయోగాలు గమనించండి :

ఆయన ఈవేళ ఢిల్లీనించి రాగలరు.

నేను మీ ఇంటికి రాలేను.

నేను వచ్చే ప్రభుత్వంలో మంత్రిని కాగలను.

నీవు ఈపని చేయగలగటం అసంభవం.

ఉపన్యాసం ఇవ్వగలగటానికి బాగా కృషి చేయాలి.

నేను నీకు మంచి రేడియో తేగలను.

[ఈ] "అమ్మా ! నన్ను ఒంటరిగా వెళ్ళనియ్యి"

"కుక్క నన్ను లోపలికి రానియ్యదు"

"మీరు నన్ను ఇంట్లో ఉండనిస్తారా ?"

పై వాక్యాల్లోవి సంయుక్త క్రియలు. వీటిలో 'ఇచ్చు' క్రియ అనుమతిని తెలియజేస్తుంది.

వెళ్ళన్ + ఇచ్చు - వెళ్ళనిచ్చు

రాన్ + ఇచ్చు - రానిచ్చు


ఉండన్ + ఇచ్చు - ఉండనిచ్చు

పోన్ + ఇచ్చు - పోనిచ్చు

అదే విధంగా ఈ కింది ధాతువులకు 'ఇచ్చు' చేర్చి అనుమత్యర్థక రూపాలు రాయండి :

చదువు, రాయు, తిను, కొను, చూచు తెచ్చు, విను, తాగు, చేయు, చెప్పు.

ఇరవయ్యో పాఠం



"శాస్త్రిగారు ఊరినించి ఎప్పుడు వచ్చారు ?"

"ఇప్పుడే ఎక్స్‌ప్రెస్ దిగి టాక్సీలో ఇంటికి వచ్చారు."

"అలాగా ! నేనూ ఆ బండికే వచ్చి, గుర్రబ్బండిమీద ఇంటికి వచ్చాను."

"ఆయనతోకూడా ఒకే బండిలో మీరూ ప్రయాణం చేశారన్న మాట."

"కాని ఆయన సంగతి నాకు తెలియదు. అంచేత నేను ఆయన కోసం వెతకలేదు."

"టెలిఫోను ఎక్కడుంది ? ఒకసారి ఫోనుచెయ్యాలి."

"అదుగో, ఆమూల బల్లపైన ఉంది."

"డైరెక్టరీ కూడా దానిదగ్గరే ఉందా?"

"సొరుగులోపల ఉన్నట్టుంది. తీసి ఇస్తాను."

"బల్లకింద ఏదో ఉందేమిటి?"

"అదా? పిల్లి! దానికి అక్కడ కూర్చోటం అలవాటు."

"పిల్లిని పెంచటంవల్ల లాభంలేదు, నష్టమే కాని."

"మనం పెంచటం ఏమిటండీ! అదే వచ్చి కూర్చుంటుంది."

"పెంచదలుచుకొంటే, పిల్లికంటె, కుక్క మంచిది."

"కుక్కవల్ల పదిమందిచేత తిట్లు తినాలి, దానికన్న చిరాకు మరొకటి ఉండదు."

"అలా అని ఉపయోగమైంది మానేస్తామా?"

"జంతువుల పెంపకం చాలా కష్టం అంటారు."

"అబ్బే! ఎవరు చెప్పింది? కుక్కల పెంపకాన్ని *గురించి* చక్కని పుస్తకాలు కూడా ఉన్నాయి."

"అలాగాండీ! ఈ విషయంలో మీ సలహా తీసుకోవాలి."

"తప్పకుండా తీసుకోవచ్చు! సలహాలకేం? ఎన్ని కావలసినా ఇస్తాను. మంచిది; ముందు నన్ను ఫోను చెయ్యనివ్వండి. తరవాత మాట్లాడదాం."

అభ్యాసం

[అ] ఖాళీలున్నచోట అవసరమైన ప్రత్యయాలు పెట్టి కింది వాక్యాలు పూర్తి చేయండి.

సరస్వతి మొన్న నా	—	వచ్చింది.
మా తమ్ముడు స్నేహితుడి	—	బజారుకు వెళ్లాడు.
నరసింహంగారి	—	వాళ్ళావిడ పొడుగు.

ఆయన మంచి మాటలుచెప్పి, నా__పని అంతా చేయించుకున్నాడు.

మీకు నా — చాలా కోపం వచ్చింది.

ఊరి — ఒక నది పారుతున్నది.

భరతనాట్యాన్ని — నాకేమీ తెలియదు.

గది — అంతా చీకటిగా ఉంది.


మనస్సు — ప్రేమ ఉంటే మాటల్తో పని ఏమిటి ?

మన దేశం — పరిస్థితి బాగాలేదు.

చెట్టు కొమ్మ — కోకిల కూర్చున్నది.

మా నాన్నగారు ఢిల్లీ — ఈవేళే వచ్చారు.

ఇరవయ్యొకటో పాఠం



శకుంతలా సరోజా అక్కచెల్లెళ్లు. రామారావూ కృష్ణమూర్తీ వాళ్ళ అన్నలు. శకుంతల పదో తరగతి చదువుతున్నది. సరోజ పన్నెండో తరగతి చదువుతూంది. సరోజ పాటలు బాగా పాడగలదు. శకుంతలా పాడుతుంది. కాని వీణ బాగా వాయించగలదు. ఇద్దరూ అందగత్తెలే! చక్కని చుక్కలు! పైగా కవలపిల్లల్లా ఉంటారు. రామారావు రష్యా వెళ్ళాడు. అక్కడ చదువుకొంటున్నాడు. తమ్ముణ్ణి కూడా అక్కడికి రమ్మని రాశాడు. కనుక, కృష్ణమూర్తి కూడా వెళ్లాలని ప్రయత్నిస్తున్నాడు. "నాన్నగారూ! అన్నయ్య రష్యా రమ్మని

రాశాడు వెళ్ళమంటారా ?" అని అడిగాడు నాన్నను. "సరే, [illegible] !" అని అన్నారాయన. కాబట్టి వచ్చే ఏడు అతని ప్రయాణం [illegible] రామారావు రసాయనశాస్త్రంలో ఎం.ఎస్ సి పాసయాడు. [illegible] ఎలక్ట్రికల్ ఇంజనీరింగు చదివాడు. ఇతను కాలక్షేపానికి [illegible] వేస్తూ ఉంటాడు. అతనికి తెలుగు సాహిత్యంలో అభిరుచి [illegible] ఎప్పుడూ కథలూ, నవలలూ, గేయాలూ, ప్రబంధాలూ [illegible] ఉంటాడు. రష్యనుభాష కూడా నేర్చుకోవాలని పట్టుబట్టాడు. [illegible] కథలు కొన్ని ఆభాషలోకి అనువదించాడు కూడా. [illegible] తెలుగులోనే కొన్ని కథలు సొంతంగా రాశాడు. [illegible] 'ఆంధ్రపత్రిక'లో వరసగా వచ్చింది. వాటితోపాటు సామాన్య [illegible] కోసం విజ్ఞానశాస్త్ర విషయాలుకూడా పత్రికల్లో రాస్తూ ఉంటాడు. [illegible] అభిరుచులకు కారణం, వీళ్ళ తల్లిదండ్రుల అభిరుచులే. [illegible] గారు కర్నాటక సంగీతంలో అందెవేసిన చెయ్యి. [illegible] కమ్మగా పాడగలరు. ఆవిడ భర్త గొప్ప సాహిత్యవేత్త. [illegible] తుడు. ఆవిధంగా, మంచి సంస్కారం, అభిరుచుల [illegible] నలుగురినీ చక్కగా తీర్చిదిద్దాయి.

అభ్యాసం

[అ] ఈకింది ప్రయోగాలు తెలుసుకోండి :

1. వాళ్ళబ్బాయి పాటపాడితే [illegible]
2. నేను వెళ్ళాను గాని ఆయన ఇంట్లో లేడు
3. నా మాట విన్నావు కాబట్టి బతికిపోయావు
4. మీరు కనక ఇంత ఉపకారం చేశారు
5. ఆ అమ్మాయి కథ రాద్దామని కూర్చుంది

6. [illegible] చీర కొనిపెట్టమని అడిగింది.

7. నువ్వు అలా అన్నావు కాని అది పచ్చి అబద్ధం.

[ఆ] 1. రామారావు అభిరుచులు ఏమిటి ?

2. మహాలక్ష్మమ్మగారికి వచ్చిన విద్య ఏమిటి ?

3. ఆ కుటుంబాన్ని తీర్చిదిద్దిన ప్రభావాలు ఏమిటి ?

ఇరవయిరెండో పాఠం



అనగా అనగా ఒకరాజు. ఆ రాజుకు ఏడుగురు కొడుకులు. ఆ ఏడుగురు కొడుకులూ వేటకెళ్ళి ఏడు చేపలు తెచ్చారు. ఏడు చేపలూ తెచ్చి ఎండలో వేశారు వాటిలో ఒక చేప ఎండలేదు.

"చేపా, చేపా! ఎందు కెండలేదు?"

"దుబ్బు అడ్డువచ్చింది."

"దుబ్బా, దుబ్బా! ఎందుకు అడ్డువచ్చావు?"

"ఆవు మేయలేదు."

"ఆవూ, ఆవూ ! ఎందుకు మెయ్యలేదు ?"

"పాలేరు నన్ను మేపలేదు."

"పాలేరూ, పాలేరూ ! ఆవును ఎందుకు మేపలేదు ?"

"అవ్వ నాకు గంజి పొయ్యలేదు."

"అవ్వా, అవ్వా ! గంజి ఎందుకు పొయ్యలేదు ?"

"పిల్లవాడు ఏడుస్తున్నాడు."

"పిల్లవాడా, పిల్లవాడా ! ఎందుకేడుస్తున్నావు ?"

"చీమ కుట్టింది."

"చీమా, చీమా ! ఎందుకు కుట్టావే ?"

"నా బంగారు కన్నంలో వేలు పెడితే కుట్టనా ?" అంది.

అభ్యాసం

పై కథను మీ భాషలోనికి అనువదించండి.

రెండో పుస్తకం–పదాలపట్టిక

మొదటి పాఠం

కూర్చొను - बैठ
ఉల్లాసంగా - आनंद से
ఈమధ్య - हाल में
కొన్నాళ్ళు - कुछ दिन
బాధపడు - पीडा सह
దొడ్లో - पिछवाडे में
చెల్లెలు - छोटी बहन
కొంటావు - खरीदोगे
చీరలు - साडियाँ
నగ - गहना; आभूषण
గాజులు - चूडियाँ
దారి - रास्ता

రెండో పాఠం

ఒంట్లో - बदन में
పడుకొనుట - लेटना
నయమగుట - चंगा होना
మందు - दवा, औषध
వాడుట - इस्तेमाल करना
మరచిపోవుట - भूल जाना
జబ్బుపడుట - बीमार पडना
తికమకపడుట - परेशान होना

మూడో పాఠం

గుడి - मंदिर
ఆలస్యం - देरी
తొడుక్కొనుట - पहनना
మిగులుట - बचा हुआ, शेष
బట్టలు - कपडे

నాల్గో పాఠం

తిట్టుట - कोसना
వాన - वर्षा
తడియుట - भीगना
బెత్తం - छडी
విరుగుట - टूटना
సగము - आधा

అయిదో పాఠం

నచ్చుట - पसंद आना

పావుగంట - सवा घंटा

నడిచివెళ్ళుట - पैदल जाना

సమాయానికి - मौके पर

డబ్బు - धन

ఆరో పాఠం

మొట్టమొదట - पहले–पहल

రమారమి - करीब–करीब

పదిహేనేళ్ళక్రితం - पन्द्रह साल पहले

శీతోష్ణస్థితి - जल–वायु

తప్పకుండా - अवश्य

కోట - किला

ఆసుపత్రి - अस्पताल

చెరువు - तालाब

జంతుప్రదర్శనశాల - चिड़िया घर

రాకపోకలు - आवागमन

ఏడో పాఠం

అక్షరాలా - अक्षरशः

తగినపదాలు - योग्य शब्द

గారె - वडा (पकवान)

ఎనిమిదో పాఠం

కొట్టుట - पीटना

వయస్సు - उम्र

పొగరుబోతుతనం - ढिठाई

అవస్థపడుట - तकलीफ उठाना

పెరుగుట - बढ़ना

కుదుటబడు - स्थिर हो, ठीक हो

వీపు - पीठ

దెబ్బ - मार, आघात

తొమ్మిదో పాఠం

ఉద్యోగం - नौकरी

తెలివితేటలు - अकलमंदी

గొడవపెట్టుట - गडबड करना

పదో పాఠం

మొక్కలు - पौधे

సంపెంగ - चंपा

మల్లె - चमेली

పొద - निकुंज

విచ్చుట - खिलना, विकसित होना

ఊగుట - झूलना

బంతి - गेंदा
ఆకులు - पत्ते
కోయుట - तोडना
దవనం - दौना
మరువం - मरुवक
పెరుగుట - बढना
కూయుట - कूकना
కోకిల - कोयल
తోట - वगीचा
సాయం - सहायता
మాసిపోవుట - मैला पड जाना

పంచదార - शक्कर
రెండున్నర - ढाई
వరస - क्रम, कतार
జానెడు - बालिश्त
పురికొస - सुतली
బత్తెము - भत्ता
అంకెలు - अंक
అంగడి - दुकान
బతుకు - जीवन
గొర్రెతోక - भेड की पूँछ

పదకొండో పాఠం

మరదలు-साली (पत्नी की बहन)
బావమరిది - साला
వేలకొలది - हजारों
తరగతి - वर्ग
జీతం - वेतन
అరగంట - आधा घंटा
ఐదున్నర - साढे पांच
ఆరుంబావు - सवा छ:
పిల్లలు - संतान
స్వంతం - निजी

పన్నెండో పాఠం

చిక్కిపోవుట - दुबला होना
ఉత్తరం - खत
బావ - बहनोई
సందిగ్ధము - दुविधा
వీలునుబట్టి - सुविधा के अनुसार
మడికట్టుట - शुध्द वस्त्र पहनना
ఆకలి - भूख
వడ్డించుట - परोसना
కూర - तरकारी
వండుట - पकाना

బంగాళదుంప - आलू
కాచుట - गरम करना
ఒదిన - भाभी
చెంబు - लोटा
ఎంగిలి - जूठन
అంటు - छुआ छूत
పనిమనిషి - नौकरानी
కడుగుట - धोना

పదమూడో పాఠం

నాయనమ్మ - दादी
భోజనానికి పిలుచుట - न्योता देना
పెళ్ళి సంబంధం - सगाई
అత్త - सास
సోమరిపోతు - सुस्त
చురుకు - फुर्ती
బుద్ధిమంతురాలు - बुध्दिमती

పద్నాలుగో పాఠం

ఒక్కణ్ణే - अकेला
కోప్పడుట - नाराज होना
సులువు - आसान; सरल

పూట - जून
పొడి - चूर्ण

పదిహేనో పాఠం

తాతయ్య - दादा
వేలెడు - अंगुली भर का
నీడ - छाया
నూనె - तेल
పారవేయుట - गिरा देना
పొద్దుఎక్కుట - दिन चढना
వంట గిన్నెలు - रसोई के बर्तन
నోరు - मुँह
శాపనార్థాలు - अभिशाप (गाली-गलौज)
కాటికి - श्मशान को
బతుకుట - जीना

పదహారో పాఠం

రొక్కము - नकद
చెక్కు - चेक
పరక - १/८ भाग
తప్పు - गलती
ఒప్పు - सही

పదిహేడో పాఠం

వేళ - समय

ఈవేళ - आज

ఊరు - गाँव

అనుమానము - संदेह; शंका

బొత్తిగా - विलकुल

పద్దెనిమిదో పాఠం

గడ్డం చేసికొనుట - दाढी वनाना

గుమ్మం - द्वार

కుక్క - कुत्ता

అలవాటు - आदत

కరుచుట - काटना

మొరుగుట - भूँकना

చించుట - फाडना

వాసన చూచుట - सूँघना

ముద్దుపెట్టుకొనుట - चूमना

మచ్చికచేసుకొనుట-लाड–प्यार करना, पालतू वनाना

బెదిరించుట - धमकाना

పందొమ్మిదో పాఠం

అగ్గిపెట్టె - अंगार की डिव्वी

రంగుల రాట్నం-चक्की (चक्कर देनेवाला हिंडोला)

ఇరవయ్యో పాఠం

గుర్రబ్బండి-इक्का, घोडे की गाडी

మూల - कोना

బల్ల - मेज़

సొరుగు - मेज की खाना

చిరాకు - चिढ जाना

జంతువులు - जानवर

ఇరవయ్యొకటో పాఠం

పెంచుట - पालना

అందగత్తె - सुंदरी

కవల పిల్లలు - जुड़वाँ बच्चे

నవల -उपन्यास

అనువాదము - अनुवाद

ఇరవయి రెండో పాఠం

చేప - मछली

ఎండ - धूप

దుబ్బు - घास की झाडी

ఆవు - गाय

పాలేరు - नौकर

గంజి - मांड

చీమ - चींटी

కన్నము - छेद